జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 సంపుటి : 01 సంచిక :252 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నవంబర్‌లో విశాఖ సదస్సు




- దేశ, విదేశాల్లో ఏపీ ప్రభుత్వ రోడ్‌షోలు.. సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం
- విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సు-2026పై సీఎం చంద్రబాబు సమీక్ష
- సదస్సుకు ముందు 5 ప్రాంతాల్లో రీజనల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ఆదేశం
- ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యతనిస్తూ 30 నియోజకవర్గాల్లో పార్కులకు శంకుస్థాపన
- పాత ఎంవోయూలను వేగంగా కార్యరూపం దాల్చాలని అధికారులకు సీఎం నిర్దేశం

**అమరావతి**

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా, పారిశ్రామికవేత్తల్లో నూతనోత్సాహం నింపేలా విశాఖపట్నంలో నిర్వహించనున్న 'సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026'ను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ సదస్సు కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి చాటిచెప్పేలా ఉండాలని స్పష్టం చేశారు. నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ సదస్సు సన్నాహకాలపై గురువారం సచివాలయంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సదస్సుకు ముందు రాష్ట్రంలోని- మిగతా3లో



## ఎంత అధికారం వచ్చినప్పటికీ సేవా మార్గాన్ని వీడం

- సేవా సంకల్ప్ యాత్రలో పాల్గొన్న వారితో సంభాషించిన ప్రదాని మోదీ
- సేవనే తమ పాలన, విలువలకు కేంద్రబిందువన్న ప్రధాని
- ప్రజలకు సేవ చేయడమే తమ ప్రాథమిక లక్ష్యంగా ఉండాలి
- ప్రజలకు సేవ చేస్తే, ఆ సేవ సందేశంగా మారుతుంది

2

# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



- పొంగిపొర్లిన వాగులు, వంకలు
- స్తంభించిన రాకపోకలు
- ఉత్తరాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తాయి
- ఎడతెరిపిలేని వానలతో జనజీవనం స్తంభించింది
- వాగులు, గెడ్డలు పొంగిపొర్లడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.
- ఉత్తరాంధ్రలో భారీ వర్షాలకు స్తంభించిన జనజీవనం

**అమరావతి**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్త రాంధ్రను భారీ వర్షాలు ముంచెత్తాయి. ఎడత రిపిలేని వానలతో జనజీవనం స్తం భించింది. వాగులు, గెడ్డలు పొంగిపొ ర్లడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచా యి. విద్యుత్ స్తంభాలు, వృక్షాలు రహదా రులపై కూలడంతో అటు విద్యుత్ సరఫ రాకు, రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డా యి. ఏజెన్సీలోని గ్రామాలను - మిగతా3లో

# హైదరాబాద్ నుంచి నందిగామ వరకే

- 6 వరుసలుగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే
- విస్తరణలో కీలక ముందడుగు
- హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం హైవే విస్తరణకు ఎన్‌హెచ్ఏఐ టెండర్ నోటిఫికేషన్‌ను జారీ
- హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) 4 నుంచి 6 వరుసలుగా విస్తరించనున్నారు



**హైదరాబాద్/విజయవాడ**

హైదరాబాద్- విజయవాడ-మచిలీపట్నం నేషనల్ హైవే (ఎన్‌హెచ్-65) 4 నుంచి ఆరు వరుసలుగా విస్తరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇందులో భాగంగానే హైదరాబాద్ నుంచి నందిగామ వరకు, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు రెండు ప్యాకేజీలుగా బిడ్‌లను ఆహ్వానిస్తూ ఎన్‌హెచ్ఏఐ బుధవారం టెండర్ నోటిఫికేషన్?ను జారీ చేసింది. అయితే ఈ పనులకు సెంట్రల్ ఎకనమిక్ ఎఫైర్స్ కేబినెట్ కమిటీ ఆమోదం లభించాల్సి ఉంది. - మిగతా3లో

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసనకు సిద్ధమైన విపక్షాలు



- పార్లమెంటులో తీర్మానం పెట్టేందుకు సన్నాహాలు!
- పార్లమెంటులో తీర్మానం తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం
- ఎన్నికల కమిషన్‌లో భిన్నాభిప్రాయాల అంశం తెరపైకి రాగా విపక్షాల నిర్ణయం!

2

## కాక్రోచ్ పార్టీ 48 గంటల అల్టిమేటం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై పెరుగుతున్న ఒత్తిడి
- ఈసీలో విభేదాల వ్యవహారంతో రాజకీయ దుమారం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు సీజేపీ 48 గంటల గడువు
- రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరిక
- రానున్న అసెంబ్లీ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్
- ఇప్పటికే విపక్షాల విమర్శల నేపథ్యంలో పెరిగిన ప్రాధాన్యం

2





## మోదీ, అమిత్ షా, సీఈసీ దేశ ద్రోహులు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అంశంపై ప్రెస్‌మీట్ నిర్వహించిన రాహుల్‌గాంధీ
- సీఈసీ చేసిన పని భారత దేశానికి వ్యతిరేకమైన చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్ అగ్రనేత
- రాజ్యాంగంపై దాడులు చేస్తున్నప్పటికీ ఆయన్ను వారు కాపాడుతున్నారు

2

# గుజరాత్‌తో ఏపీ భాగస్వామ్యం

- గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్‌తో నారా లోకేశ్ భేటీ..
- రెండు రాష్ట్రాల మధ్య 'కోస్ట్ టు కోస్ట్' కారిడార్
- ఏపీ, గుజరాత్ మధ్య 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటుపై చర్చ
- గిఫ్ట్ సిటీ తరహాలో వైజాగ్, అమరావతిలో బిజినెస్ డిస్ట్రిక్టుల అభివృద్ధికి సహకారం కోరిన లోకేశ్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రెండు తీరప్రాంత రాష్ట్రాల పరస్పర సహకారంతో దేశాభివృద్ధికి దోహదపడే పలు కీలక ప్రతిపాదనలను ఆయన ముఖ్యమంత్రి ముందుంచారు. ముఖ్యంగా, గుజరాత్ పశ్చిమ తీరాన్ని, ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని కలుపుతూ 'కోస్ట్ టు కోస్ట్' వాణిజ్య కారిడార్ ఏర్పాటు ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. ఈ భేటీలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక ప్రగతిలో కీలకమైన తీరప్రాంత రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, గుజరాత్ - మిగతా3లో



## బీజేపీలో భారీ సంస్థాగత మార్పులు

- తెలుగు రాష్ట్రాల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా మధుకర్..
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్
- ఏపీ, తెలంగాణ సంస్థాగత ప్రధాన కార్యదర్శిగా మధుకర్ నియామకం
- తెలంగాణ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా దశరథ్ బాధ్యతలు

ఆంధ్రప్రదేశ్‌తో సహా 5 రాష్ట్రాలకు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శిగా శివప్రకాశ్

- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు కొత్త సంస్థాగత ప్రధాన కార్యదర్శుల నియామకం::

2

# వర్షపు నీరు వృథా కానీయొద్దు

- ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి
- వర్షాలు, నీటి ప్రవాహాలపై ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు
- కష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం



**అమరావతి**

వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం చేశారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం, డేటా అనలిటిక్స్, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావంపై సీఎం చర్చించారు. తీవ్ర - మిగతా3లో

# కూటమి ప్రభుత్వం పూసల కులస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## అనంతపురం జిల్లా పూసల సంఘం అధ్యక్షులు హనుమంతు

**సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :**, పూసల కుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పూసల జాతి మా సంక్షేమం, భవిష్యత్తు ఈ ఎస్టీ గుర్తింపుపైనే ఆధారపడి ఉన్నాయి ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పూసల కులస్తుల సుదీర్ఘ నిరీక్షణకు కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు మీడియా వేదికగా మాట్లాడు తున్నాడు గత ఎన్నికల ప్రచారంలో భాగంగా మరియు అంతకుముందు కూడా కూటమి నాయకులు పూసల కులాన్ని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పూసల కులస్థుల సామాజిక, ఆర్థిక, విద్యా వెనుకబాటుతనాన్ని గుర్తించి, వారికి తగిన న్యాయం చేస్తామని అప్పట్లో ఇప్పుడున్న ముఖ్యమంత్రి గారు ఇప్పుడున్న నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఆ నమ్మకంతోనే పూసల కుల బాంధవులందరూ కూటమి ప్రభుత్వ విజయానికి తమ వంతు మద్దతును అందించారు కానీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా తమ డిమాండ్లపై ఎలాంటి పురోగతి లేకపోవడం పూసల కులస్థులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలి. పూసల కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అవసరమైన శాసనసభ తీర్మానాన్ని ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అలాగే, పూసల కుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి, నిధులు కేటాయించాలని, తరతరాలుగా సంచార జీవులుగా జీవిస్తున్న పూసల కుటుంబాలకు ఇప్పటికీ సొంత ఇల్లు, స్థిర నివాసం అనేది నెరవేరని కలగానే మిగిలిపోయింది. గ్రామాలు, పట్టణాల శివార్లలో తాత్కాలిక గుడిసెలు వేసుకుని కాలం వెళ్లదీస్తున్నారు విద్యా, ఉద్యోగ రంగాలలో మా పిల్లలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నాము. ప్రభుత్వం మా విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలించి, త్వరలోనే స్పష్టమైన ప్రకటన చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పూసల కుల బాంధవులను ఏకం చేసి పెద్ద ఎత్తున శాంతియుత ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము అని పూసల కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నాము అని పత్రికా విలేకరుల కు తెలిపారు.



## కడివెల్లలో సబ్సిడీపై పశుగ్రాసం పంపిణీ



**ఎమ్మిగనూరు ప్రతినిధి , సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి ):** కరువు నివారణ చర్యల్లో భాగంగా ఎమ్మిగనూరు మండలం కడివెల్ల గ్రామంలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పశువుల దాణాను పంపిణీ చేస్తున్నట్లు కడివెల్ల వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కె. మంజుల తెలిపారు. పశువులకు అందించే ఈ దాణా పాల ఉత్పత్తి పెంపునకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. పశుగ్రాసం కొరతను నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మేత జొన్నలను కూడా రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కరువు పరిస్థితుల్లో పశువులకు పోషకాహారం అందించడంతో పాటు గడ్డి కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కె. మంజుల కోరారు. ఈ కార్యక్రమం రైతులు వెటర్నరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోడూరు మండల పరిషత్ కు ప్రత్యేక అధికారిగా వి వాణి శైలజ.

**ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతల స్వీకారం.**



**పోడూరు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 24** పోడూరు మండల పరిషత్ కు ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా భూగర్భ జలవనుల శాఖ అధికారి వి శైలజ గురువారం పిడిఓ కార్యాలయంలో విధులలో చేరి బాధ్యతలు చేపట్టారు మండల్ పరిషత్తు ప్రత్యేకత గారికి బాధ్యతను చేపట్టిన శైలజ రానికీ రానికి రానికి ఎంపీడీవో బీరు మంగా కుమారి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు ఎంపీడీవో కార్యాలయం సూపరిటిండెంట్ సిబ్బంది అభినందించిన వారిలో ఉన్నారు. మండల పరిషత్ పాలకవర్గంల పదవీకాలం ముగియడంతో మండల పరిషత్ లకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిన సంగతి విధితమే.

## చేపలవేటకువెళ్ళొద్దు!..

**భారీవర్షాలు కురుస్తున్నాయి!..**

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలి!..**

**ఎస్సై ఎస్.కె.సాధిక్!..**



**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** తుఫాన్ ప్రభావంతో వర రామచంద్రాపురం, మండలంలో ఎడ తెరిపి లేకుండా భారీవర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్.కె సాధిక్, కోరారు. గురువారం సిబ్బందిలో అన్నవరం వాగువద్ద, వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక పక్క భారీవర్షాలు, ప్రమాదకరంగా ఉన్నాయని, వాగులు, ఉదృతంగా ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. చేపలవేటకు వెళ్ళొద్దని, ఇటువంటివి పరిస్థితుల్లో సహకరించాలి కోరారు.

## భారీ వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

**లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి**

**నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దు**

**పిల్లల పట్ల తల్లిదండ్రులు నిఘా ఉంచాలి**



**ఎటపాక, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరిగే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు తక్షణమే అప్రమత్తం కావాలని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని ఆయన సూచించారు. ప్రమాదాల బారిన పడకుండా ఉండటానికి చెరువులు, కుంటలు, కాలువలు, పొంగిపొర్లుతున్న వాగులు మరియు నదుల పరిసరాలకు ఎవరూ వెళ్లకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా చేపలు పట్టడం, ఈత కొట్టడం, స్నానాలు చేయడం వంటి పనుల కోసం నీటిలోకి దిగడం ప్రాణాంతకమని హెచ్చరించారు. చిన్నారులు, బాలురు నీటి వనరుల వద్దకు వెళ్లకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై నీరు నిలిచిన ప్రాంతాలు, కాజ్‌వేలు దాటేటప్పుడు ప్రయాణికులు తీవ్ర అప్రమత్తత పాటించాలన్నారు. వర్షాలు, ఈదురు గాలుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తుల వేళ అధికార యంత్రాంగం ఇచ్చే సూచనలు, ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించి ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించాలని వెంకటరామిరెడ్డి కోరారు.

## ఏజెన్సీలో గత మూడు రోజులుగా భారీవర్షాలు!..

**డ్యూటీ చేయాలంటే వాగు దాటాల్సిందే?..**



**వరరామచంద్రాపురం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఏజెన్సీలో ఇలాంటి ఇబ్బందులు ఎన్నో? డ్యూటీ చేయాలంటే వాగు దాటాల్సిందే? అందులోనూ హెల్త్ డిపార్ట్మెంట్, ప్రాణాలు పన్నంగా పెట్టి డ్యూటీ చేయాలి. ఏజెన్సీ ప్రాంతంలో అన్నీ గొట్టాల "చప్టాలే"వాగు ఉధృతి పెరిగితే ప్రాణ సంకటమే? గతమూడు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు ఏజెన్సీపరిధిలో అన్నీ వాగులు, వంకలు, పొంగి ప్రవహిస్తున్నాయి. ఏదిఏమైనా ఒక మహిళా ఉద్యోగి వాగు దాటుతున్న దృశ్యం మనం చూస్తున్నాం. ఇలాంటి సంఘటనలు ఏజెన్సీ సదామామూలే?

## రాష్ట్ర స్థాయిలో మన్యం వాసుల గళం

**ఉద్యోగుల సమస్యలపై తుష్టి జోగారావు నిరంతర పోరాటం**





**కూనవరం సెప్టెంబర్ 24. ప్రజా జ్యోతి విజయవాడ, మంగళగిరి:** కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో మన్యం ప్రాంతానికి చెందిన ఉద్యోగుల ప్రతినిధులు నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ మంగళగిరిలోని సి ఎఫ్ డబ్ల్యూ, కార్యాలయంలో ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులతో నిర్వహించిన చర్చల్లో మన్యం ప్రాంతానికి చెందిన ఉద్యోగుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో-చైర్మన్, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తుష్టి జోగారావు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలకంగా పాల్గొన్నారు. అలాగే ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం వెంకటేశ్వరరావు, ఏ పి ఎం ఒ హెచ్ సి ఈ, కో-ఆర్డినేటర్ సిహెచ్ దుర్గ ప్రసాద్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. మన్యం ప్రాంతానికి చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర స్థాయిలో ప్రస్తావిస్తూ, వారి హక్కులు, ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారం కోసం తుష్టి జోగారావు నాయకత్వంలో ప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

## ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా చర్యలు తీసుకున్న టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి

**ఆటో డ్రైవర్ల సమస్యపై వైకుంఠం జ్యోతి తక్షణ స్పందన**

**ప్రధాన రహదారిపై ఆటోల నిలుపుదలకు ప్రత్యామ్నాయ స్థలం**



**ఆలూరు, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు పట్టణంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యపై టీడీపీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి స్పందించారు. గురువారం పట్టణంలో పర్యటిస్తున్న సమయంలో ఆలూరు––ఎల్లార్తి ప్రధాన రహదారిపై ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన వైకుంఠం జ్యోతి.. ఆటో డ్రైవర్లతో నేరుగా మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రధాన రహదారిపై ఆటోలు నిలపకుండా, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా క్రమశిక్షణ పాటించాలని సూచించారు. అదే సమయంలో ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఆమె తెలుసుకున్నారు. ఆటోలు నిలిపేందుకు ప్రత్యేకంగా అనువైన స్థలాన్ని ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు ఆటో డ్రైవర్లకు కూడా అనుకూలమైన పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వైకుంఠం జ్యోతి హామీ ఇవ్వడంతో ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు.

## తమ న్యాయమైన డిమాండ్స్ తీర్చాలంటూ ఆలమూరులో జోరువానలో వీఆర్ఏలు అర్ధనగ్న నిరసన



**ఆలమూరు సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం ఎదుట గల ధర్నా చౌక్ లో గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏలు)చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 9వ రోజుకు చేరింది. మండల వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో జోరువానలో శిబిరం వద్ద అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పే స్కేల్ ఇవ్వాలని, అర్హులైన వారికి పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఏ కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని వారు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చూడాల్సింది మా అర్ధనగ్న ప్రదర్శన కాదని దీని వెనుక ఉన్న మా కుటుంబాల ఆకలి,ఆవేదన, అన్యాయాన్ని అంటూ రోడ్డెక్కిన వీఆర్ఏలు వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇషాక్, సెక్రటరీ కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు జి.నాగేశ్వర రావు, మండలంలోని వీఆర్ఏలు దీక్షలో పాల్గొని నినాదాలు చేశారు.

## చీర్ల సాయి కృష్ణ తేజ యాదవ్ కు పీజీ ఎంట్రన్స్ లో 720/495 మార్కులు సాధించాడు.



గత నెల 30 తేదీ ఆదివారం జరిగిన నేషనల్ టెస్టు పీజీలో చెన్నూరు గ్రామానికి చెందిన. చీర్ల. సాయికృష్ణ తేజ యాదవ్ కు గురువారం వచ్చిన ఫలితాల్లో 720/ 495 సాధించాడు. ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి 13495 ర్యాంకు సాధించాడు. గతంలో చిత్తూరు జిల్లా కుప్పం లో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. 5నుంచి 8 తరగతి వరకు రాజంపేట జోహార్ నవోదయ స్కూల్లో విద్యను అభ్యసించాడు. 9,10 తరగతిలో రాజంపేట రాజు విద్యాసంస్థల నందు(9.8 పాయింట్లు) సాధించారు చదివాను.. అనంతరం ఇంటర్మీడియట్ విజయవాడ చైతన్య కాలేజీ (1000/955 మార్పు) నందు విద్యను అభ్యసించాడు. ఈ సందర్భంగా డాక్టర్ అయ్యి ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని అన్నారు. తల్లిదండ్రుల. చీ ర్ల. కృష్ణవేణి. చెన్నయ్య యాదవ్ తన అన్న విజయ్ కృష్ణవంశీ యాదవ్. ఉపాధ్యాయులు. ప్రొఫెసర్ల సహాయంతోనే ర్యాంకు సాధించాలని తెలిపారు

# నైపుణ్యానికి ఉద్యోగ భరోసా...!

## 1,455 కొలువులతో యువతకు బంగారు భవిష్యత్తు

## 28 ప్రముఖ కంపెనీలతో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ మెగా జాబ్ మేళా విజయవంతం

## పాల్గొన్న టీడీపీ ఇంచార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు





**ఆలూరు, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ –** యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి నైపుణ్యాలకు తగిన ఉద్యోగాలను అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో బి జె ఆర్ హైస్కూల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాలో 28 ప్రముఖ కంపెనీలు పాల్గొని, వివిధ విభాగాల్లో మొత్తం 1,455 ఉద్యోగ ఖాళీలకు అభ్యర్థులను ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువత హాజరై తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడంతో పాటు, నేరుగా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి తమ ప్రతిభను చాటుకునే అవకాశం ఈ జాబ్ మేళా ద్వారా లభించింది. ఉద్యోగాన్వేషణ లో ఉన్న యువతకు ఈ కార్యక్రమం మంచి వేదికగా నిలిచింది. కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి, ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పాల్గొని జాబ్ మేళాను ప్రోత్సహించారు. యువత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కోవాలని వారు సూచించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించడం, నిరుద్యోగితను తగ్గించే దిశగా ఇలాంటి జాబ్ మేళాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల భాగస్వామ్యంతో అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి!

## భారీవర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తమైన ఐ.టీ.డీ.ఏ,ప్రాజెక్టు అధికారి!..

## మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన అధికారి (ఐ.ఏ.ఎస్),శుభం నోఖ్వాల్,!..



**వరరామచంద్రాపురం, సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** చింతూరు డివిజన్ పరిధిలో గతకొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, రానున్నరోజుల్లో వరదలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఐ.టీ.డీ.ఏ, ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు.వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలనుపటిష్టంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యం లో గురువారం ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్, వరరామచం ద్రాపురం, మండల తహసీల్దార్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వరద ప్రభావం,లో తట్టు ప్రాంతాల పరిస్థితి, ప్రజల రాకపోకలు, రహదారులు, వంతెనలు, తాగునీరు, విద్యుత్, వైద్యసేవలు తదితర అంశాలపైసమగ్రంగా సమీక్షించారు.

### వరద పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ!..

క్షేత్రస్థాయి సిబ్బందితో నిరంతర సమన్వయం చేసుకోవాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. ముఖ్యంగా వరద ప్రభావానికి గురయ్యే గ్రామాలు,లోతట్టు ప్రాంతాలు, నదులు, వాగులు, కాలువలకు సమీపంలో ఉన్న నివాస ప్రాంతాలు,ప్రధాన రహదారులు, వంతెనలు, ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.మండల స్థాయిలో అధికారులు 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండి, పరిస్థితులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. చిన్నసమస్య కూడా పెద్ద సమస్యగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో శాఖల మధ్య సమన్వయంతో తక్షణ స్పందన ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను నియమించి, సంబంధిత మండల అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వరద పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించేలా చర్యలు చేపట్టారు. డివిజన్ స్థాయిలో, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వరదలు, రహదారి అంతరాయాలు, ప్రజల అత్యవసర అవసరాలు,ఇతర సమస్యల పై సమాచారంఅందిన వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.

### వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి!..

వరదల సమయంలో ప్రజలకు వైద్యసేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ప్రాథమికఆరోగ్యకేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులను తగినంతగా అందుబాటులో ఉంచాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటుఅత్యవసర వైద్యసేవలకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిస్థితి మరింత తీవ్రతరం కాకముందే అవసరమైన గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు లేదా సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తలను అప్రమత్తం చేసి గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర బలహీన వర్గాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, అత్యవసర పరిస్థితులు లేదా వైద్య అవసరాలు ఎదురైన వెంటనే వైద్య, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ,ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమించి, వారికి కేటాయించిన గ్రామ పంచాయతీలలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. గ్రామపంచా యతీ పరిధిలోని గ్రామ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, వైద్య,పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని తక్షణమే అందించాలన్నారు.

### ప్రజల రాకపోకలపై ప్రత్యేక నిఘా!..

వర్షాలు,వరదల కారణంగా రహదారులు,వంతెనలపై ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజల రాకపోకల పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నీటి ప్రవాహం పెరిగిన ప్రాంతాల్లో ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగించకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు.

### అన్నవరం వంతెన పరిశీలన!..

వరరామచంద్రాపురం,తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం అనంతరం ప్రాజెక్ట్ అధికారి అన్నవరం వంతెనను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వంతెనపై నీటి ప్రవాహం,ప్రజల రాకపోకలు,రహదారి పరిస్థితి, భద్రతా చర్యలను పరిశీలించారు.వరద పరిస్థితుల్లో ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా అవసరమైన రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సమయంలో ప్రజల రాకపోకలను నియంత్రించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### కూనవరం వంతెన వద్ద!..

కూనవరం వంతెన వద్ద శబరి--గోదావరి సంగమ ప్రాంతం పరిశీలనఅనంతరం ప్రాజెక్ట్ అధికారి కునవరం వంతెన వద్దకు చేరుకుని శబరి,గోదావరి నదుల సంగమ ప్రాంతాన్ని పరిశీలించారు.అక్కడి నీటిమట్టం,వరద ప్రవాహం, నదుల సంగమ ప్రాంతంలో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులను అడిగి తాజా నీటిమట్టాలు,వరద ప్రవాహం, పరిసర ప్రాంతాల పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.నదీ పరివాహక ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నీటిమట్టం పెరుగుతున్న సందర్భంలో ప్రభావితమయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు.అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని,ప్రజల సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!..

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు జారీ చేసే సూచనలు,హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ప్రాజెక్ట్ అధికారి సూచించారు. నదులు, వాగులు, వరద నీరు ప్రవహించే ప్రాంతాల్లో అనవసరంగా ప్రయాణించకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు సంబంధిత రెవెన్యూ, వైద్య, పోలీస్ అధికారులను లేదా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని సూచించారు.ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ,వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్నిశాఖలు సమన్వయంతో, పని చేస్తున్నాయని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

## వద్దిపర్రులో నక్కల డ్రైన్ ను పరిశీలించిన ఆర్టీవో, తహసీల్దార్.


**పోడూరు ప్రజాజ్యోతి.రిపోర్టర్ కొట్టి రామం.సెప్టెంబర్ 24.** తుఫాను, వాయు గుండము ప్రభావంతో పోడూరు మండలం శివారు గ్రామమైన వద్దిపర్రులో నక్కల డ్రైన్ పొంగి ప్రవహిస్తుండటంతో నీటి ప్రవాహం ప్రభావాన్ని నరసాపురం ఆర్టీవో దాసి రాజు పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ గురువారం వద్దిపర్రు గ్రామంలోని నక్కల డ్రైను ను పంట పొలాలను పరిశీలించారు. పెనుమదం గ్రామంలో అధిక వర్షాల వలన పాక్షికంగా దెబ్బతిన్న కంజులూరి రామకృష్ణ కు చెందిన పెంకుటిల్లును తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ పరిశీలించారు. మండలంలో గత రెండు రోజులుగా ఏకదాటిగా కురుస్తున్న వర్షాలకు వేడంగి పాలెం గ్రామంలో దెబ్బతిన్న అరటి తోటలు మరియు వరి పంట పొలాలు తహసీల్దార్ తనిఖీ చేశారు. వర్షాబావ పరిస్థితులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని గ్రామ రెవిన్యూ



అధికారులను తహసీల్దార్ ఆదేశించారు.

## ఆలూరు సమస్యలపై ఇన్‌చార్జి మంత్రి నిమ్మలతో ఈడిగ గోవింద్ గౌడ్ భేటీ

సాగునీరు, అభివృద్ధి, మౌలిక వసతులపై కీలక చర్చ



**హోళగుంద, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ –** కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవింద్ గౌడ్,యువ నాయకులు ఈడిగ రాజేంద్ర గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఆలూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు, ఆంధ్రప్రదేశ్ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్, హైకోర్టు అడ్వకేట్ లక్ష్మీ శైలజలతో కలిసి మంత్రి నిమ్మల రామానాయుడును ఈడిగ గోవింద్ గౌడ్ కలిశారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాగునీటి సమస్యలు, మౌలిక వసతులు, ప్రజల అవసరాలు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరఫున చొరవ తీసుకోవాలని వారు మంత్రిని కోరారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## భారీ వర్షాలతో నిండుతున్న సుబ్బారెడ్డి సాగర్

సాగునీటిపై రైతుల్లో చిగురించిన ఆశలు



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు సుబ్బారెడ్డి సాగర్‌కు భారీ వర్షాలతో జలకళ వచ్చింది. కొంతకాలంగా వర్షాభావ పరిస్థితులతో సాగునీటి లభ్యతపై రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో సాగునీటి అవసరాలకు నీటిని వినియోగించరాదంటూ జిల్లా కలెక్టర్ సైతం ఆదేశాలు జారీ చేశారు.తాజాగా కురిసిన భారీ వర్షాలతో సుబ్బారెడ్డి సాగర్‌లోకి భారీగా వరదనీరు చేరింది.దీంతో సాగర్‌లో నీటి మట్టం గణనీయంగా పెరిగి కళకళలాడు తోంది. సాగర్‌కు జలకళ రావడంతో పరిసర ప్రాంతాల రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వర్షాలు ఇలాగే కొనసాగితే సుబ్బారారెడ్డి సాగర్‌లో నీటి నిల్వలు మరింత పెరిగి పంటల సాగుకు ఉపయోగపడతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ విప్లవ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అడ్వకేట్ నెరమెట్ల ఎల్లన్నకు ఘన సత్కారం



**సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :–** అనంతపురం పట్టణంలోని ఎన్జీవో హోమ్‌లో అనంతపురం జిల్లా పూర్వ విప్లవ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అడ్వకేట్ నెరమెట్ల ఎల్లన్నకు ఘనంగా సత్కారం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్‌లో తన పేరును అడ్వకేట్‌గా నమోదు చేసుకుని, న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నెరమెట్ల ఎల్లన్నను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి రాజారాం అధ్యక్షత వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి పూర్వ విప్లవ విద్యార్థులు వందలాది మంది తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.సామాజిక సేవ నుంచి న్యాయ సేవ వరకు జనజీవన ప్రవంతిలోకి తిరిగి వచ్చిన అనంతరం నెరమెట్ల ఎల్లన్న సాధారణ జీవితం కొనసాగిస్తూ, తన వంతుగా సామాజిక సేవ చేస్తూ ఉన్నత విద్యను అభ్యసించారని వక్తలు పేర్కొన్నారు. అనేక సవాళ్లను అధిగమించి నేడు న్యాయవాదిగా ఎదగడం తమ అందరికీ గర్వకారణమని అన్నారు.పేద ప్రజలు, బలహీన వర్గాలకు న్యాయపరమైన సేవలు అందిస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఈ సందర్భంగా వక్తలు ఆకాంక్షించారు.నెరమెట్ల ఎల్లన్న ప్రస్థానం సామాజిక సేవ నుంచి న్యాయ సేవ వైపు సాగడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు.

### ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.

ఈ కార్యక్రమంలో విరూపాక్షి, మాదాపురం శంకర్, గంగమ్మ, మోపిడి గోవిందు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్, బండారు కుల్లాయప్ప, బడ మాదన్న, తగరకుంట కిష్టా, కుంటమద్ది సుబ్బరాయుడు, నాగేంద్ర, కత్రిమల మల్లయ్య, పూరేందర్ రెడ్డి, మనోహర్, రాకెట్ల మీనుగా రామాంజనేయులు, హనుమన్న, ముష్టూరు రామకృష్ణ, అనుంపల్లి ప్రతాప్, పాల్చర్ల ముస్తూర్ రామకృష్ణ, కదిరెప్ప, ముకుందాపురం ఓబులప్ప, ఎర్రిస్వామి, మరూర్ వంశీ, ఎర్రిస్వామి బళ్లారి, వన్నూరు స్వామి మోపిడి, వెంకటస్వామి, ఓబులేష్, గంగరాజు, కిరణ్, కదడుగుంట రామచంద్ర, వెంకటేష్, రమేష్, పూజారి గంగప్ప, దస్తగిరి, మాధవ తదితరులు పాల్గొన్నారు.అలాగే అభిమానులు, శ్రేయోభిలాషులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నెరమెట్ల ఎల్లన్నకు అభినందనలు తెలిపారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు..



**హోళగుంద, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాల ను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు.దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా దర్గా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అదేవిధంగా గురువారం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,సాయి బాబా ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రక్తదానంతో మానవత్వాన్ని చాటిన విద్యార్థులు

**ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా ఘనంగా రక్తదాన శిబిరం**




**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** గురువారం పట్టణంలోని ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, జన విజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఉత్సాహంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రానికి అందజేశారు. రక్తదానం చేసిన విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. “రక్తదానం అంటే రక్తాన్ని ఇవ్వడం మాత్రమే కాదు.. ఆపదలో ఉన్న ఒక మనిషికి జీవితంపై ఆశను ఇవ్వడం” అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్. హరిప్రసాద్ యాదవ్ అన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్. హరిప్రసాద్ యాదవ్, గుంతకల్లు మండల గ్రామీణ పోలీస్ అధికారి బాలముని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథులను కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా అభినందించారు. వారు మాట్లాడుతూ యువత విద్యతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని, రక్తదానం వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజం పట్ల తమ బాధ్యతను చాటాలని అన్నారు. విద్యార్థులు చూపిన స్పందన అభినంద నీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, అధ్యాపకులు హనుమంత రెడ్డి, డాక్టర్ పవన్ కుమార్, నారాయణ, రవిశంకర్, వైద్యాధికారి ప్రజ్ఞా పవిత్ర, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు సత్య, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోడూరులో వర్షంలోనూ కొనసాగుతున్న వి అర్ ఎ ల నిరసన.



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 24.** తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ పోడూరు మండలం లోని వి అర్ ఎ లు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేస్తున్న నిరసన ప్రదర్శన గురువారంఏకధాటి వర్షంలోను కొనసాగింది. 9వ రోజుకు చేరిన నిరసన ప్రదర్శనలో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి వి అర్ ఎ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోడూరు మండలం వి అర్ ఎ ల సంఘం అధ్యక్షులు బి ప్రకాశరావు ఉపాధ్యక్షులు కె సూర్యనారాయణ మండలంలోని 33 మంది వి అర్ ఎ లు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల కుమార్తె, అల్లుడు పెళ్లిరోజు వేడుకలు

**పేదలకు భోజనాలు, చీరలు దుప్పట్లు పంపిణీ.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 24.** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ ల మొదటి పెళ్లి రోజు వేడుకలు గురువారం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు పేదల సమక్షంలో పెళ్లిరోజు కేకు కట్ చేసి అందరికీ పంచారు. మంత్రి నిమ్మల రామానాయుడు వ్యవస్థాపకులుగా ఉన్న ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద నిర్వహించబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ వద్ద పేదలకు భోజనాలు పెట్టారు. పేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకలలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు శ్రీజ పవన్ లకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీపీ వైస్ ఎంపీపీలు,ఎంపిటిసిలకు “సన్మాన సభ



**సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :–** వజ్రకరూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వజ్రకరూరు మండల పార్టీ అధ్యక్షులు బిందెల సోమశేఖర్ రెడ్డి గారీ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ దేవి భాయ్ గారికి వైస్ ఎంపీపీలు సుశీల రాణి సుంకమ్మ గారికి అలాగే మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల గౌరవ ఎంపిటిసి సభ్యులను వజ్రకరూర్ గ్రామంలో ఎంపీడీవో ఆఫీస్ నందు వారి పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా వారు ప్రజలకు చేసిన సేవలను గుర్తిస్తూ వారిని గౌరవించే విధంగా వారికీ సన్మాన సభ ని ఏర్పాటు చేయడం జరిగింది ఏర్పాటు చేసి ఘనంగా మండల ఎంపీపీ దేవి భాయ్ గారిని వైస్ ఎంపీపీ సుశీల రాణి సుంకమ్మ అలాగే మండల గౌరవ ఎంపీటీసీలు తట్రకల్లు ఎంపీటీసీ రామకృష్ణ వజ్రకరూర్ ఎంపీటీసీ మున్నా కొనకొండ్ల ఎంపీటీసీలు 1.మునయ్య 2. పాపన్న 3.ఉదయ్ గూలపాళ్యం ఎంపిటిసి నారాయణ పందికుంట ఎంపీటీసీ నారాయణస్వామి నీ ప్రజలకు వారు చేసిన సేవలను కోనీయాడు తూ వైయస్సార కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శాలవాలు పూలహారాల తో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది వారి పదవి కాలం పూర్తి అయినందున వారికీ అభినందనలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రసాద్ రెడ్డి గారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు డిష్. సురేష్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల జగదీష్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బోయ సుశీలమ్మ మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్ వజ్రకరూర్ తాజా మాజీ సర్పంచ్ మోనాలిసా రైతు సంఘం నాయకుడు ముస్టూర్ రెడ్డి మాజీ సర్పంచ్ భూమా కమలమ్మ వజ్రకరూర్ గ్రామ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి మాజీలిసర్పంచ్ శివాజీ నాయక్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్యాపిలి కిష్ట జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శ్యామ్ సీనియర్ నాయకులు నల్ల బోతుల రాజు ప్యాపిలి బీమా రామ్లు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు మరియు ఆరోగ్యంపై అవగాహన





**విద్యార్థుల ఆరోగ్యం –ఆరోగ్యకరమైన సమాజానికి బలమైన పునాది: నారాయణ నాయక్**


**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరాం సహకారంతో గురువారం పట్టణంలోని ఎస్ కే పి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు మరియు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉచిత కంటి స్క్రీనింగ్ పరీక్షలు, విజన్ టెస్ట్ నిర్వహించడంతో పాటు, కంటి ఆరోగ్యం, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ మరియు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా నారాయణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ను గుర్తించిన ఎస్కెపి ప్రభుత్వ జూనియర్ కళాశాల జూనియర్ లెక్చరర్స్ నాగమణి, కావలి రామాంజనేయులు నారాయణ చారిటబుల్ ట్రస్ట్‌లో సభ్యత్వం స్వీకరించారు. సంస్థ నిర్వహిస్తున్న ఆరోగ్య మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నారాయణ చారిటబుల్ ట్రస్ట్ అధ్య క్షులు నారాయణ నాయక్ మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సభ్యత్వం స్వీకరించి, సేవా కార్యక్రమాలకు సహకరిం చేందుకు ముందుకు వచ్చిన ఎల్.నాగమణి మరియు కావలి రామాంజనేయులుకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు, విద్యాసంస్థలు మరియు సేవాభావం కలిగిన వ్యక్తుల సహకారం తో మరిన్ని ఆరోగ్య, సామాజిక సేవా కార్యక్రమా లను నిర్వహించేందుకు ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించ డం ద్వారా చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంపై అవగాహ న కల్పించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాలాబాయి, కళాశాల లెక్చరర్లు, నారాయణ చారిటబుల్ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఆర్. నారాయణ నాయక్, జి.ఎం. చలపతి, గుర్రం సూర్యనారాయణ, ఎస్. నారాయణ రెడ్డి, నారాయణస్వామి, తేజ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన శాంతిరాం నంద్యాల వారికి, ఎస్ కె పి ప్రభుత్వ జూనియర్ కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్ కి, అధ్యాపకు లకు, ట్రస్ట్ కమిటీ సభ్యుల కు మరియు సభ్యత్వం స్వీకరించి సంస్థకు సహకరిం చేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణకు ఘన వీడ్కోలు

--ముగిసిన ఉమ్మడి తూర్పుగోదావరి జడ్పీ పాలన

--ఆశించిన స్థాయిలో ఏలేశ్వరం మండలాన్ని అభివృద్ధి చేయలేకపోయాం

--రెండేళ్లు కొవిడ్.. అనంతరం నిధుల కొరతతో అభివృద్ధికి ఆటంకాలు



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ పాలన ముగిసిన నేపథ్యంలో ఏలేశ్వరం మండలాన్ని ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామని జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి సత్యనారాయణ అన్నారు.జిల్లా పరిషత్‌కు నిధుల కొరత కారణంగా ప్రజలు ఆశించిన రీతిలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టలేకపోయామని తెలిపారు.జిల్లాబోర్డుగా ప్రారంభమై,అనంతరం జిల్లా పరిషత్‌గా,ప్రస్తుతం జిల్లా ప్రజాపరిషత్‌గా కొనసాగుతున్న ఈ సభలో ఎందరో ప్రముఖులు పనిచేశారని అన్నారు.అటువంటి సభలో జడ్పీటీసీగా పనిచేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.తాము బాధ్యతలు చేపట్టిన అనంతరం రెండేళ్లపాటు కొవిడ్ కారణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకాలు ఏర్పడ్డాయని,అనంతరం జిల్లా పరిషత్‌కు నిధుల కొరత ఏర్పడటంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయామని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో తామే ఉమ్మడి జిల్లా పరిషత్‌లో చివరి పాలకవర్గ సభ్యులుగా నిలిచే అవకాశం ఉందన్నారు.ఏలేశ్వరం మండల జడ్పీటీసీగా తనను ఎన్నుకున్న మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన పదవీకాలంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు నీరుకొండ రామకుమారి సత్యనారాయణ ధన్యవాదాలు తెలిపారు.

## సామాజిక పింఛన్ లబ్ధిదారుల చేతికే ఇవ్వాలని ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి



**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** సామాజిక పింఛన్ల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా నూతన విధానాలతో పేదలకు ఇస్తున్న పింఛన్లలో 200 నుండి 500 రూపాయలు వరకు బ్యాంకుల ద్వారా కాకుండా లబ్ధిదారుల చేతికి ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పేదలకు ఇస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పులు చేస్తు 200 నుండి 500 రూపాయలు వరకు భ్యాంకు లలో జమచేస్తాము అంటు న్నారు దీనివలన పింఛన్ల లబ్ధిదారులు ప్రధానంగా వృద్ధులు, వితంతువులు, వికాలంగులు చాల ఇబ్బం దులు పడుతారు చాలమం దికి బ్యాంక్ అకౌంట్లు ఉండవు కొంతమందికి అకౌంట్లు ఉన్న కూడా అవి ‘0’ అకౌంట్లుగా ఉండే పరిస్థితి ఉంది లబ్ధిదారులు ఈ చిన్న మొత్తం కోరకు భ్యాంకుల చుట్టు తిరగాలం టే ప్రయాణపు కర్చులకే ఈడబ్బు కర్చు అవుతుంది, భ్యాంక్ వారుకూడా మినిమం బ్యాలెన్సు పేరుతో ఇతర చార్జీల పేరుతో ఈ డబ్బుకూడా కటింగ్ చేసే అవకాశం ఉంది. కావునా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాత పద్దతిలోనే పింఛన్ మొత్తం డబ్బు ఇంటి వద్దనే లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పింఛన్ల లబ్ధిదారులను కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తు న ఉద్యమాల చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సురేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, తిమ్మప్ప, ఈరన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కౌతాళంలో తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీ భూ రీ-సర్వే అవగాహన కార్యక్రమం.



**కౌతాళం,సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ రీ- సర్వే కార్యక్రమంలో భాగంగా కౌతాళంలో గురువారం రోజున తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రీ సర్వే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కౌతాళం గ్రామంలో దాదాపు పదివేల ఎకరాల భూమి రీ సర్వే ప్రారంభిస్తున్నామని కాబట్టి ప్రతి ఒక్క రైతు నోటీసు అందిన వెంటనే భూ సర్వేకు సహకరించాలని భూ రీ సర్వే ముఖ్య ఉద్దేశం రైతు యొక్క భూమి ఎప్పటికప్పుడు రెవెన్యూ రికార్డుల్లో పకడ్బందీగా ఉంటుందని భూ ఆక్రమణకు తావివ్వకుండా అరికట్టగలుగుతామని తెలిపారు.సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు మాట్లాడుతూ ప్రతి ఒక రైతు రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే రెవెన్యూ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు, టిడిపి నాయకులు కాశీ విశ్వనాథ్, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్,టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజా నందు, యువ నాయకులు సుల్తాన్ సుభాన్, గొట్టయ్య, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## గొట్టాల వంతెనపై చెత్త,కర్ర దుంగలు తొలగింపు!..


**స్పెషల్ ఆఫీసర్ ఎం.పి.డి.వో, ఇమ్మానియల్!..**



**వరరామచంద్రాపురం సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** అన్నవరం వాగుఉధృతి విపరీతంగా పెరిగి చెట్లు, మండలు, పెద్ద, పెద్ద, కర్రదుంగలు గొట్టాల వంతెనకు అడ్డుపడటంతో వరరామచంద్రాపురం, స్పెషల్ ఆఫీసర్ ఏ.పి.డి.వో, ఇమ్మానియల్, ఆదేశాలతో రేఖపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ దుర్గ ప్రసాద్,జె.సి.బి,తో దగ్గరుండి తొలిగించారు. కర్ర దుంగలు,చప్టా పైకి వస్తే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున వాటిని వెంటనే తొలగించడం జరిగిందని స్పెషల్ ఆఫీసర్,ఎం.పి.డి.వో, ఇమ్మానియల్, వివరించారు. భారీవర్షాలు నేపథ్యంలో అవసరమైతే తప్ప బయటికి రావొద్దని కోరారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాగులు పరివాహాక ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రత్తిపాడు మండల ప్రత్యేకాధికారిగా వి వి వి సత్యనారాయణ

**--బాధ్యతలు స్వీకరించిన వి వి వి సత్యనారాయణ**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లాకు చెందిన సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వి వి వి సత్యనారాయణ ప్రత్తిపాడు మండల ప్రత్యేక అధికారిగా గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు,సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు.ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.మండలంలో ప్రజలకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని తెలిపారు.మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రత్యేక అధికారి వి వి వి సత్యనారాయణ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడివో ఎంవీఆర్ కుమార్ బాబు,ఏవో ఎ వి ఆర్ ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెంలో విద్యుత్ ప్రమాదంలో తల్లి, కుమారుడు మృతి చెందిన ఘటనపై ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సానుభూతి తెలియజేసి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఘటన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతి చెందిన తల్లి, కుమారుడి కుటుంబాలకు చెరో రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల పరిహారం అందించను న్నట్లు పేర్కొన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విపత్తు సమయంలో బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా అధికారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏలు మోకాళ్లపై కూర్చుని నిరసన

**దీక్షకు మద్దతు తెలిపిన ఏఐటియుసి**





**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల మండల అధ్యక్షుడు హరి ప్రసాద్, ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం వీఆర్ఏలు సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా సీనియర్ వీఆర్ఏ లు రామాంజనేయులు, మస్తానయ్య, శివప్ప ఆధ్వర్యంలో మోకాళ్ళపై కూర్చుని సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరిప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖలో సుమారు 20 వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా కేవలం రూ.10,500 జీతంతో వీఆర్ఏలు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. తెలంగాణ తరహాలో వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారిని సెటిల్‌మెంట్ వీఆర్ఏలుగా నియమించా లని, అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం పదోన్నతులు కల్పించాలని కోరారు. మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో వయసుతో సంబంధం లేకుండా ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించా లని డిమాండ్ చేశారు. ఈ దీక్షల కూర్చున్న వీఆర్ఏలు సంఘం సీనియర్ వీఆర్ఏలు రామాంజనేయు లు, మస్తానయ్య, శివప్ప, అధ్యక్షులు హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు సురేష్, ట్రెజరర్ రాజు, అరుణ్, నాగరాజు, శ్రీనివాసులు, రమేష్ దీక్షలో కూర్చున్నారు.

**వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని: ఏఐటీయూసీ**

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించి వారిని ఆదుకోవా లని ఏఐటీయూసీ కార్మిక సంఘం అండగా ఉంటుందని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు 9వ రోజు చేపట్టిన దీక్షకు ఏఐటియుసి పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను కూటమి ప్రభుత్వం అందించక పోవడం చాలా బాధాకరమని, గతంలో సుప్రీంకోర్టు చెప్పినట్లుగా ధరలకు అనుకూలంగా కనీస వేతనం ఇవ్వాలని, ప్రస్తుత పరిస్థితులను బట్టి కనీస వేతనాలు 26000 ఇవ్వాలని వీఆర్ ఏలు రిటైర్మెంట్ అయిన తర్వాత వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామక ఉద్యోగం ఇవ్వాలని, వీఆర్ఏలలో చదువు కున్న వారికి పదోన్నతులు కల్పించాలని, అధికారులు వేధింపు లు ఆపాలని, తక్షణమే వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్క రించాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. లేని పక్షంలో వీఆర్ఏల ఉద్యమాలకు ఏఐటియుసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఈశ్వరయ్య, నాయకులు దౌల, ఉమర్ భాషా, ఆంజనేయులు, నవీన్ పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

# ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ చూపించిన హెచ్ఎం రమేష్ నాయుడు







**కౌతాళం,సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎరిగేరి నందు 9వ మరియు 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎమ్మిగనూరులోని సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ మరియు రిటైల్ రంగానికి సంబంధించిన విశాల్ మార్ట్‌ను సందర్శించారు. ఇంజనీరింగ్ విద్య, సాంకేతిక పరిజ్ఞానం, వివిధ వృత్తి అవకాశాలు,అలాగే రిటైల్ రంగంలో వస్తువుల నిర్వహణ, విక్రయ విధానం, కస్టమర్ సేవలు తదితర అంశాలపై విద్యార్థులు ప్రత్యక్ష అవగాహన పొందారు.ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం లభించడంతో పాటు, భవిష్యత్తులో తమకు ఆసక్తి ఉన్న వృత్తి మరియు విద్యా రంగాలను ఎంపిక చేసుకోవడానికి అవసరమైన అవగాహన కలిగింది.విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం మరియు వివరణలను వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్ శ్రీమతి రసీదా బేగం, లక్ష్మన్న మరియు వెంకటేష్ అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమేష్ నాయుడు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అనుభవాత్మక అభ్యసనను అందించే ఇటువంటి క్షేత్ర సందర్శనలు వారి నైపుణ్యాభివృద్ధికి, వృత్తి అవగాహనకు మరియు భవిష్యత్ కెరీర్ ప్రణాళికకు ఎంతో



ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# తుపాను ప్రభావం... గర్భిణులకు ముందస్తు వైద్య భద్రత

**డెలివరీకి 15 రోజుల ముందే గుర్తింపు..**

**కోతులగుట్ట సీహెచ్‌సీలో ముందస్తు అడ్మిషన్**

**కూనవరం సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి కూనవరం:** తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కూనవరం మండలంలోని మారుమూల, అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గర్భిణీ స్త్రీల భద్రతపై వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించారు. కూనవరం హాస్పిటల్ పరిధిలోని మెట్టరామవరం పాలగూడెం, బోదునూరు తదితర అటవీ ప్రాంతాల్లో ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టారు. ప్రస్తుతం వాగులు, గుట్టలు పొంగిపొర్లుతున్న పరిస్థితుల్లో అత్యవసరంగా ప్రసవ నొప్పులు ప్రారంభమైతే మారుమూల ప్రాంతాల నుంచి ఆసుపత్రికి చేరుకోవడం కష్టసాధ్యమవుతుందని వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో డెలివరీకి సుమారు 15 రోజుల ముందుగానే గర్భిణులను గుర్తించి, ముందస్తుగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం ద్వారా ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఐటీడీఏ పీఓ, డిప్యూటీ డీఎంహెచ్ఓ , కూనవరం హాస్పిటల్ వైద్యాధికారి



డాక్టర్ చేతన్ కుమార్ సూచనల మేరకు వైద్య సిబ్బంది ఈ ముందస్తు చర్యలు చేపట్టారు.కోతులగుట్ట సీహెచ్‌సీని సురక్షిత ప్రాంతంగా గుర్తించి అక్కడ గర్భిణీ స్త్రీలను ముందుగానే చేర్పించి, సురక్షితంగా ప్రసవం జరిగేలా అవసరమైన వైద్య ఏర్పాట్లు చేశారు. తుపాను సమయంలో రవాణా సమస్యలు, వాగుల ఉధృతి కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై గర్భిణీ కుటుంబ సభ్యులకు కూడా వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ డి. శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ టి. రామకృష్ణ, ఏఎన్ఎం టి. వెంకటమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ గౌతమీ, ఏఎన్ఎం సీహెచ్. రోజా, ఆశా కార్యకర్తలు ఎస్. రాజలక్ష్మి, పి. భూబమ్మ, ఎం. ముత్తమ్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొని గర్భిణులను ముందస్తుగా ఆసుపత్రికి తరలించి



అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నారు.తుపాను సమయంలో గర్భిణుల ప్రాణ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వైద్య సిబ్బంది చేపట్టిన ఈ ముందస్తు చర్యలు మారుమూల ప్రాంతాల ప్రజలకు భరోసానిస్తున్నాయి.

## రైతులకు ఈ-కేవైసీ తప్పనిసరి

**పంట నమోదు చేసుకోవడంతో పాటు ఈ-కేవైసీ పూర్తి చేయాలి**

**పంట కొనుగోళ్లు, బీమా, ఎరువుల విక్రయాలకు ఈ కేవైసీ కీలకం**

**మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్**

**హోళగుంద, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ -** రైతులు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ-పంటలో నమోదు చేసుకోవడంతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్ దళ్ సూచించారు. రైతులు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు, సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలంటే ఈ-కేవైసీ తప్పనిసరిగా ఉండాలని అధికారులు తెలిపారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల్లో పంటల కొనుగోలు, పంటల బీమా, ఎరువుల విక్రయాలు, పెట్టుబడి రాయితీ తదితర ప్రయోజనాలకు ఈ-కేవైసీ అవసరమని పేర్కొన్నారు.అందువల్ల హోళగుంద మండలంలోని రైతులందరూ తమ పంట వివరాలను ఈ-పంటలో నమోదు చేసుకుని, ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారాన్ని తమకు తెలిసిన రైతులకు, రైతు సంఘాలు మరియు రైతు వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా తెలియజేయాలని కోరారు.



# సచివాలయాల అడ్మిన్ లకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు పట్టణం లో ఉన్న అన్ని సచివాల యాల అడ్మిన్ లకు, ఇన్చార్జి అడ్మిన్ లకు, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం గురించి సచివాలయాల మేనేజర్ పరమేశ్వర్ రెడ్డి సూచనలతో గురువారం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, న్యాయవాది బిఎస్. కృష్ణారెడ్డి సమాచార హక్కు చట్టం గురించి అడ్మిన్ లకు అవగాహన కల్పించారు. సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి చట్టాల గురించి మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ)భారత పౌరులకు భావి వ్యక్తీకరణ స్వేచ్ఛ వాక్ స్వతంత్యాలు ప్రసాదించింది. సమాచార హక్కు చట్టం బిల్లును 15 జూన్ 2005లో రాష్ట్రపతి ఆమోదం తెలిపి, జూన్ 21న అమల్లోకి వచ్చిందని, ప్రజా సమాచార అధికారికి అప్లికేషన్ పెట్టుకున్నట్లైతే ఆర్.టి.ఐ చట్టం కాల పరిమితి 30 రోజులని, అంతలోపు సమాచారం ఇవ్వకపోతే, ఆపైన అప్పిలేట్ అధికారికి అప్లై చేసుకోవచ్చు అని, కేంద్రంలో రాష్ట్రంలో కేంద్ర సమాచార కమిషన్, రాష్ట్రంలో రాష్ట్ర సమాచార కమిషనర్లు ఉంటారని, వారికి సివిల్ కోర్టు పవర్స్ ఉంటాయని, అధికారి తప్పు చేసినట్లయితే, దాదాపు 25 వేల రూపాయ లు ఫైన్ వేసే అధికారం ఉంటుందని. అధికారులకు తప్పు చేసినట్టయితే సమన్లు ఇష్యూ చేసి విచారణ చేసే అధికారం కమిషనర్లు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. వ్యక్తి ప్రాణానికి స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం కోసం దరఖాస్తు చేసినప్పుడు ఆయా అధికారి 48 గంటల గరిష్ట పరిమితిలో జవాబు ఇవ్వాలి. ప్రతి పౌరుడు అధికారులతో చట్టంలోని సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం పొందడానికి అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో సచివాలయాల మేనేజర్ ముక్కా పరమేశ్వర్ రెడ్డి, పట్టణంలో ఉన్న సచివాలయాల అడ్మిన్లు, ఇన్చార్జిలు, మున్సిపల్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పొలాలను పరిశీలించిన కలెక్టర్

**రైతు సమస్యలపై అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు**



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాలతో నీట మునిగిన వరి పొలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొల్లూరు మండలం చిన్నపులివర్రు గ్రామంలో రైతులతో కలిసి పొలాల్లో పర్యటించి పంట నష్టం, నీటి ముంపునకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు .డ్రెయిన్లు పూడిపోవడం, పంట కాలువల తూములు దెబ్బతినడంతో నీరు బయటకు వెళ్లడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ డ్రెయిన్లలో పూడిక తొలగించే చర్యలు చేపట్టాలని ఆర్డీఓను ఆదేశించారు. దెబ్బతిన్న తూములకు మరమ్మతులు చేపట్టి నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.వర్షాల కారణంగా జిల్లాలో జరిగిన పంట నష్టంపై సమగ్ర వివరాలు సేకరించి నివేదిక అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ–క్రాప్ నమోదు, పంటల బీమా, ఎరువుల పంపిణీ, సాగు విస్తీర్ణంపై మండలాల వారీగా వివరాలు సిద్ధం చేయాలని సూచించారు. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని రైతులకు కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ రైతులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గ్రామస్తులు, రైతులు రహదారులు, బస్సు సౌకర్యం, పింఛన్లకు సంబంధించి సమర్పించిన వినతులను స్వీకరించి, వాటిపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ పర్యటనలో ఆర్డీఓ బి. శ్రీదేవి, జిల్లా వ్యవసాయ అధికారిణి ఏ. లక్ష్మి, డీఎల్‌డీవో పద్మావతి, తహశీల్దార్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తే ఎన్ఎస్ఎస్ లక్ష్యం




**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** విద్యార్థి దశ నుంచే సమాజ సేవ పట్ల బాధ్యతను పెంపొందించుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ 57వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నిస్వార్థ సేవే నిజమైన సేవ అని, మహాత్మా గాంధీ ఆశయాల స్ఫూర్తితో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆమె చెప్పారు. దేశవ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ సేవలు విస్తరించాయని, విద్యార్థులు స్వచ్ఛందంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. నేను కాదు. నువ్వే అనే ఎన్ఎస్ఎస్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్వలాభాపేక్ష లేకుండా దేశ సేవకు అంకితం కావాలని సూచించారు.సేవను బాధ్యతగా భావించి ముందుకు సాగినప్పుడే విద్యార్థుల్లో సామాజిక చైతన్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో దేశ సమైక్యత, అహింస, శాంతి కోసం సేవ చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఐక్యత, క్రమశిక్షణ, ఉత్సాహాన్ని పెంపొందించేలా ప్రత్యేక చప్పట్ల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో లంబోదరుడి నిమజ్జనోత్సవం

**గంగమ్మ ఒడికి చేరిన బొజ్జ గణపయ్యలు**
**'గణపతి బప్పా మోరియా' నినాదాలతో మార్మోగిన వీధులు**
**వర్షాన్ని సైతం లెక్కచేయక శోభాయాత్రలో కదంతొక్కిన భక్తజనం**




**ఎటపాక, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** తొమ్మిది రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథులు గురువారం భక్తిశ్రద్ధల నడుమ గంగమ్మ ఒడికి చేరారు. ఎటపాక మండల పరిధిలోని గన్నవరం, నందిగామ గ్రామాల్లో మహిళా నాయకురాలు పునుగుపాటి ప్రవంతి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విఘ్నేశ్వరుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామాల్లోని వినాయక మండపాల నుంచి ప్రారంభమైన నిమజ్జన శోభాయాత్రలు ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన ట్రాక్టర్లపై స్వామివారి విగ్రహాలను ఉంచి ఊరేగించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల భజనలు, యువకుల నృత్యాలతో పల్లె వీధులు హోరెత్తాయి. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. నిమజ్జనోత్సవాల సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేపట్టి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఊరేగింపు సమయంలో భారీ వర్షం కురిసినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున తరలివచ్చి శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం జలాశయం వద్ద వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ భక్తిప్రపత్తులతో స్వామివారి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రాము, సంతోష్, వంశీ, రవి, మైథిన్, సతీష్, శరత్, అశోక్, వెంకటేశ్వర్లు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చొప్పెల్లలో శెట్టిబలిజ రామాలయం వద్ద జరిగే శ్రీ శారదా దేవి నవరాత్రి ఉత్సవాలకు పందిరి రాట కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు



**ఆలమూరు సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):** శ్రీ శారదా దేవి నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం చుట్టే కార్యక్రమాల్లో భాగంగా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని శెట్టిబలిజ రామాలయం ఆలయ ప్రాంగణంలో పందిరి రాట పాతే కార్యక్రమాన్ని గురువారం ఉత్సవ కమిటీ వారు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ నారాయణమూర్తి వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, గణపతి పూజ, సంకల్పం నిర్వహించి పందిరి రాటను ప్రతిష్ఠించారు.వచ్చె నెల అక్టోబర్ 11 నుండి 21 వ తేదీ వరకు జరిగే శ్రీ శారదా దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారికి వివిధ అలంకారాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ వారు తెలిపారు.శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలను, తదుపరి జరిగే అన్నసంతర్పణను విజయవంతంగా నిర్వహించేందుకు భక్తులు, దాతలు సహకరించాలని ఉత్సవ కమిటీ వారు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ శారదా దేవి అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు అనుసూరి లక్ష్మణరావు, అనుసూరి సూరిబాబు, గుత్తుల రాజు, చిట్టూరి పండు, అనుసూరి సురేష్, కపిలేశ్వరపు సాంబశివరావు, అనుసూరి రమేష్, అనుసూరి రాము, అనుసూరి బాసు, అనుసూరి వీరాస్వామి, అనుసూరి నాగేంద్రబాబు, అనుసూరి రాము, అనుసూరి మణికంఠ, గుత్తుల రాజేష్, గుత్తుల వీర్రాజు, చిట్టూరి శ్రీనివాసు వెంకటలక్ష్మి దంపతులు, దంగేటి చంటి,గోపి సాయి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్స్ పాలసీ డైవర్షన్ రాజకీయమే.

**వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు**
**జోగాడ ఉమా మహేశ్వరరావు.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 24.** సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స ర్స్ కు వారి పోస్టు రిచ్ ఆదారంగా నాలుగు కేటగిరీ లుగా విభజించి నెలకు 2500 నుండి 15 వేలు వరకు ఇస్తామంటూ కేబినేట్ ఆమోదం కూడా తెలపటం కూటమి ప్రభుత్వం డైవర్సన్ రాజకీయంలో బాగమేనని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమా మహేశ్వరరావు ఆరోపించారు. చేయనిది చేస్తున్నాం. చేయలేనిది చేస్తాం అంటూ చంద్రబాబు పవన్ లోకేష్ లు చెప్పింది ప్రజలు నమ్మడం లేదని కాబోలు.ప్రభుత్వ పదకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ఈ మార్గం ఎంచుకుని ఉంటారన్నారు.అసలు మహిళలకు ఇస్తానన్న నెలకు 1500 ఆడబిడ్డ నిది ఇంతవరకు లేదని ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టు గా ఉద్యోగాలు ఇవ్వలేదని నెలకు మూడు వేలు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఇవ్వటం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 27 నెలలో ఏమి చేసారని ఈ పాలసీ తీసుకొచ్చారని అయన ప్రశ్నించారు. మీ మాటలను ప్రజలు నమ్మడం లేదని ఇప్పుడు సరికొత్తగా ప్రజలతోనే అబద్దాలు చెప్పించాలనే సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్స ర్స్ పాలసీ ని తీసుకొచ్చారని జోగాడ విమర్శించారు.

## తాడివలస రెల్లిగడ్డ వద్ద గుర్రపు డెక్క తొలగింపు

**– నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా జేసీబీ సహాయంతో తొలగింపు**
**చర్యలు చేపట్టిన మాజీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం తాడివలస రెల్లిగడ్డ వద్ద నాలుగు కెనాల్ లో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించే చర్యలు చేపట్టారు. గుర్రపు డెక్క పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, ప్రస్తుతం రెండు కెనాల ద్వారా మాత్రమే నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. పైనుంచి గుర్రపు డెక్క కొట్టుకురావడంతో మిగిలిన రెండు కెనాలు సైతం మూసుకుపోయే అవకాశం ఉండటంతో సమీపంలోని పంట పొలాలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యను గ్రామస్తులు మాజీ సర్పంచ్ తమ్మినేని మణెమ్మ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆమె, జేసీబీ సహాయంతో గుర్రపు డెక్కను తొలగించే చర్యలు చేపట్టారు. నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ సమస్యపై వెంటనే స్పందించి గుర్రపు డెక్క తొలగింపు చర్యలు చేపట్టిన మాజీ సర్పంచ్ తమ్మినేని మణెమ్మ కి తాడివలస గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తుఫాన్ ప్రభావిత ప్రజలకు అండగా పిన్నింటి భానోజీ నాయుడు

**– రణస్థలం పంచాయతీలో ఉదయం 6 గంటల నుంచే పర్యటన**
**– పేద ప్రజలకు ఆహార పంపిణీ**



**రణస్థలం , ప్రజా జ్యోతి : న్యూస్**ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రణస్థలం పంచాయతీలో తుఫాన్ ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ప్రజలకు అండగా నిలిచారు.ఉదయం 6 గంటల నుంచే ప్రజల మధ్యకు చేరుకుని తుఫాన్ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి సహాయం అందించారు. ఇందులో భాగంగా పేద ప్రజలకు ఆహారాన్ని పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి, వారి అవసరాలను తెలుసుకుంటూ సహాయక చర్యల్లో భాగస్వాములయ్యారు.ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన పిన్నింటి వెంకట భానోజీ నాయుడు చర్యలపై స్థానికులు అభినందనలు తెలిపారు.

## ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పర్యటన

**--మోకాళ్ల లోతు వరద నీటిలోకి దిగి బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే..**
**--అధికారుల నిరంతర పర్యవేక్షణకు ఆదేశం**
**--వేలంక, వీరవరం గ్రామాల్లో నీటమునిగిన ఇళ్లు,పంట పొలాల పరిశీలన**





**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కిర్లంపూడి మండలంలోని వేలంక,వీరవరం గ్రామాల్లో వరద ముంపు ప్రాంతాలను జగ్గంపేట ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు,టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ గురువారం పరిశీలించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలతో పాటు లోతట్టు ప్రాంతాల్లోని నివాస గృహాలు నీట మునిగాయి.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మోకాళ్ల లోతు వరద నీటిలోకి దిగి ముంపు ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు.వరద నీటిలో చిక్కుకున్న ఇళ్లను, నీట మునిగిన వరి పొలాలను పరిశీలించి బాధితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వరద పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..ముంపు ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. బాధిత ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.ఈ పర్యటనలో కిర్లంపూడి తాజా మాజీ ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ,తూము కుమార్,మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, గండే చల్లారావు,ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ,తహసీల్దార్ సాయికిరణ్,ఆయా గ్రామాల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**– అనంతగిరి ఎస్సై శంకర్ రావు. సూచన.**



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి ఎస్సై శంకర్ రావు గురువారం సూచించారు. అనంతగిరి మండలంలోని తదితర లోతట్టు ప్రాంతాల ప్రజలు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని, ముంపు ప్రాంతాలు, ఉధృతంగా ప్రవహించే వాగుల వద్దకు ఎవరూ వెళ్లరాదని హెచ్చరించారు.తుఫాను నష్టాన్ని నివారించేందుకు మండలంలోని అన్ని పంచాయతీలలో ముందస్తు అత్యవసర చర్యలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఆస్తి నష్టం గానీ, ప్రాణ నష్టం గానీ సంభవించిన వెంటనే స్థానిక గ్రామ సచివాలయానికి లేదా అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పోలీస్ యంత్రాంగం క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నారని ఎస్సై స్పష్టం చేశారు.

## 161 మంది లబ్ధిదారులకు గృహాల మంజూరు పత్రాల పంపిణీ

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి**



**బేతంచెర్ల:సెప్టెంబర్ 24,(ప్రజా జ్యోతి)**ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హత పొందిన 161 మంది లబ్ధిదారులకు నూతన గృహాల మంజూరు పత్రాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంజూరైన ఇళ్లను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన నిర్మించుకునేలా అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.కార్యక్రమంలో హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు, తహసీల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు, హౌసింగ్ ఏఈ కేశవ్, టీడీపీ మండల కన్వీనర్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, లోడ్డ శేఖర్, వారల రాముడు, లోడ్డ రామమద్దయ్య తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని సందర్శించిన డోన్ ఎమ్మెల్యే

**ఉత్పత్తి ప్రక్రియ, కార్మికుల సంక్షేమం, భద్రతా ప్రమాణాలపై యాజమాన్యంతో చర్చ**



**బేతంచెర్ల:సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**బేతంచర్ల మండలంలోని సిమెంట్ నగర్‌లో ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించి, పరిశ్రమలో కొనసాగుతున్న ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఇతర కీలక విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యేకు యాజమాన్య ప్రతినిధులు పరిశ్రమ కార్యకలాపాలు, ఉత్పత్తి విధానం తదితర అంశాలను వివరించారు. అనంతరం పరిశ్రమ అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం, స్థానికంగా ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై యాజమాన్యంతో ఎమ్మెల్యే చర్చించారు.అదేవిధంగా ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం, వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, పని ప్రదేశంలో భద్రతా ప్రమాణాల అమలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.పరిశ్రమల అభివృద్ధితో స్థానిక ప్రాంతానికి ఆర్థికంగా, సామాజికంగా ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పరిశ్రమ యాజమాన్యం, కార్మికులు, స్థానిక ప్రజల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు ఎమ్మెల్యేకు పరిశ్రమకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఫ్యాక్టరీలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్ఐ రమేష్ బాబు, మండల టిడిపి కన్వీనర్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య , జాకిరుల్ల బేక్, ఉన్నం సూధకర్ , రాధాకృష్ణ ,బుక్కపురం లక్ష్మన్న, వారాల రాముడు , లొడ్డ రామమద్దయ్య ,లొడ్డ శేఖర్ ఫ్యాక్టరీ అధికారులు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బదినేహాల్ గ్రామంలో బీ.డీ అత్రితనయ్ గౌడ్ కు నివాళులర్పించిన తమ్ముడు బీ.డీ విక్రమ్ వల్లభ గౌడ్ మరియు తనయుడు కార్తీక్ గౌడ్







**:-చిరస్మరణీయుడు సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివి... అత్రీతనయ గౌడ్ యూత్**

**కౌతాళం,సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** బి.డి.అత్రి తనయ గౌడ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన తమ్ముడు మరియ తనయుడు.గురువారం రోజున బదినేహాల్ గ్రామంలో అత్రి గౌడ జయంతి సందర్భంగా ఆయన తమ్ముడు బి.డి.విక్రమ్ వల్లభ గౌడ,అలాగే అత్రి గౌడ తనయుడు బి.ఏ.కార్తిక్ గౌడ ముందుగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం లో పూజలు నిర్వహించి,తర్వాత ఆయన అభిమానులతో కలిసి సమాధి దగ్గర నివాళులు అర్పించి అదోని జీవన జ్యోతి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాజకీయ స్వలాభం కోసం,పదవుల కోసం మా నాయకుడు ఎప్పుడు ఆశ పడలేదు.ప్రజలకు మంచి జరిగితే సంతోష పడేవాడు. ఎప్పుడు ప్రజల మధ్య ఉండేవాడని అభిమానులు,అత్రి గౌడ యూత్ సభ్యులు తెలిపారు.ఇలాంటి నాయకుడి దగ్గర కోంత కాలం అయిన కలిసి పని చేసినందుకు కష్టాలు వస్తే ఎలా ఎదుర్కొవాలి, ధైర్యంగా ఆయన నిలబడి మమ్మల్ని నిలబేడుతూ మాకు జీవితంలో ఎన్నో విషయాలలో మార్గదర్శిగా ఉన్నారు. ఆయన మా మధ్య లేకున్నా ఆయన ఆశయాలు కోనసాగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. అదే విదంగా సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము అని అత్రి తనయ గౌడ్ యూత్ తెలిపారు.అదేవిధంగా ఆయన జ్ఞాపిక సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు పెన్సిళ్లు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, అభిమానులు,అత్రి గౌడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల అభివృద్ధికి రూ.86.5 కోట్లతో పనులు





**ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి**

**బేతంచెర్ల:సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**పట్టణ సమగ్ర అభివృద్ధిలో భాగంగా రూ.86.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి శంకుస్థాపన, భూమిపూజ చేశారు.ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి వసతులు, కాలువల అభివృద్ధి, నగర పంచాయతీ భవన నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. బేతంచెర్ల పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రూ.86.5 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, తాగునీటి వసతులు, కాలువల అభివృద్ధి వంటి పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.బేతంచెర్ల పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తూ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, ఎంపీడీవో ఫజల్ రహిమాన్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు, తహసీల్దార్ నాగమణి, సీఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు, టీడీపీ మండల కన్వీనర్, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, భీమేశ్వర రెడ్డి, ఉన్నం సుధాకర్, బండి కాటి వెంకటేశ్వర్ రెడ్డి, నాగ మోహన్, మేకల నాగరాజు, రూబెన్, గూటం శివ, లొడ్డ రామమద్దయ్య, వారల రాముడు, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి లొడ్డ శేఖర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోపాటు సమాజ సేవలోనూ విద్యార్థులు భాగస్వాములు కావాలి

**------ప్రిన్సిపాల్ ప్రవీణ**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ డే**






**హొళగుంద, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ ఎస్ ఎస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రవీణ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపైనే కాకుండా సమాజం పట్ల బాధ్యతను కూడా అలవర్చుకోవాలని సూచించారు. చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ సీఎం చెన్నబసయ్య మాట్లాడుతూ.. ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని, ఆయా గ్రామాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఎన్ ఎస్ ఎస్ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్, మేయర్, జడ్పీటీసీ స్థానాలలో ఏది ఏకగ్రీవం కానివ్వం

**కాంగ్రెస్ విజయమే లక్ష్యం**

**కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం**



**కర్నూలు సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి, ప్రతినిధి )** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి దీటుగా ఎదుర్కోవాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఏర్పాటు పై జరిగిన సమావేశంలో క్రాంతి నాయుడు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఎన్నికల కమిటీ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్సీ,ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు గారిని చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగిందని జిల్లా నాయకులు,కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు సభ్యులుగా ఉంటారని స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు కమిటీ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు,కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయనసూచించారు.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ,ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,పార్టీ అభ్యర్థులకు, నాయకులు, కార్యకర్తలు పూర్తి సహకారం అందించాలని కోరారు.వ్యక్తిగత విభేదాలకు తావులేకుండా అందరూ ఐక్యంగా ముందుకు సాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయవచ్చని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎన్నికల కమిటీ జిల్లా చైర్మన్,ఎం సుధాకర్ బాబు,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సి బజారన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్,ఆదోని కాంగ్రెస్ నాయకులు దిలీప్ ధోకా,ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ మారుతీ రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనిత్ రాయల్, మంత్రాలయం గోవర్ధన్ రెడ్డి కర్నూల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అలీ ఖాన్, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్,ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్ ఈ లాజరస్,గూడూరు కాంగ్రెస్ నాయకులు బండిరాజు,అలెన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి,షేక్ మాలిక్,కే రాఘవేందర్ రెడ్డి, జాన్ సదానందం,సాయినాథ్ విజయభాస్కర్,ఐ ఎన్ టి యు సి,కర్నూలు ఇంచార్జ్ ఏ రాజేంద్రప్రసాద్,యు శేషయ్య, చిన్న స్వామి,ప్రభాకర్,రిజ్వాన్, హుస్సేన్ మొదలగువారు పాల్గొన్నారు

## మహిళల భద్రతపై శక్తి బృందాల నిఘా




**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి) మహిళలు, బాలికల భద్రతకు భంగం కలిగించే చర్యలపై బాపట్ల జిల్లా పోలీసులు నిఘా** ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందాలు రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విద్యాసంస్థలు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఆకతాయిల కదలికలను పర్యవేక్షించాయి. శక్తి బృందాల ఇన్‌చార్జి సీఐ ఎస్. సుబ్బారావు ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం ఆయా ప్రాంతాల్లో పర్యటించి విద్యార్థినులు, మహిళలతో మాట్లాడారు. ఈవ్‌టీజింగ్, వెంబడింపులు, అసభ్య ప్రవర్తన వంటి ఘటనలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా శక్తి యాప్, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని రోడ్డు భద్రతపై సూచనలు చేశారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగిస్తూ అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు.

## 174 జీవోను రద్దు చేయాలి

**అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలి**




**కర్నూలు సెప్టెంబరు 24 ( ప్రజా జ్యోతి, ప్రతినిధి )**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద కొత్త లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలు ప్రకటించిందని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో 174 జీవో అర్హులైన పేదలకు అడ్డంకిగా మారిందని ఆ జీవో రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ విద్యుత్ వినియోగం 300 యూనిట్ల కంటే తక్కువగా ఉండాలని మున్సిపల్ ప్రాంతాల్లో 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ బిల్డ్ అప్ ఏరియా కలిగిన సొంత ఇల్లు ఆస్తి ఉండకూడదని,నాలుగు చక్రాల వాహనము ఉండకూడదని మూడు ఎకరాల కంటే తక్కువ లేక మా గాని భూమి మూడు ఎకరాల కంటే తక్కువగా ఉండాలని 174 జీవోలో పేర్కొనడం బాధాకరమన్నారు. దారిద్ర రేఖకు దిగనున్న ప్రతి పేదవాడికి పెన్షన్ మంజూరు చేయాలని,లేనిపక్షంలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాయవాది బోయకాంతి నాయుడు ఆదేశాల మేరకు ఆందోళన చేస్తామని మీసాల సుమలత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూజారి చంద్రశేఖర్ శర్మ, నాగేంద్ర మునీర్ నాగప్ప, బోయబిసమ్మ నారాయణమ్మ,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు,

## తల్లి - కుమారుడి మృతిపై కోన దిగ్భ్రాంతి



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం చెరువు పాలెంలో విద్యుత్ షాక్‌తో తల్లి రమాదేవి, కుమారుడు వెంకటేశ్వర్లు మృతి చెందడం తీవ్ర విచారకరమని మాజీ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వర్షాలు, ఈదురుగాలులు వీస్తున్న సమయంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు, చెట్ల కింద ప్రజలు ఉండకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో స్తంభాలు, విద్యుత్ లైన్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు విద్యుత్ ప్రమాదాలపై అన్ని శాఖల అధికారులు అవగాహన కల్పించాలని, వర్షాల సమయంలో మరింత జాగ్రత్తలు తీసుకునేలా సూచించాలని కోన రఘుపతి కోరారు.

## వానల వేళ జాగ్రత్త - ఆరోగ్యమే ముఖ్యం



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. విజయమ్మ సూచించారు. వర్షపు నీరు నిల్వ ఉండటం, తాగునీరు కలుషితం కావడం, దోమల వృద్ధితో సీజనల్ అంటువ్యాధులు ముప్పు పొంచి ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తాగునీటిని కాచి లేదా శుద్ధి చేసి మాత్రమే వినియోగించాలని, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. జ్వరం, విరేచనాలు, వాంతులు వంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తే స్వయంగా మందులు వాడకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్, క్లోరిన్ మాత్రలు సిద్ధంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.

## తుఫాన్ ప్రభావిత ప్రజలకు అండగా పిన్నింటి భానోజీ నాయుడు

**- రణస్థలం పంచాయతీలో ఉదయం 6 గంటల నుంచే పర్యటన**
**- పేద ప్రజలకు ఆహార పంపిణీ**



**రణస్థలం , ప్రజా జ్యోతి : న్యూస్** ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రణస్థలం పంచాయతీలో తుఫాన్ ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ప్రజలకు అండగా నిలిచారు. ఉదయం 6 గంటల నుంచే ప్రజల మధ్యకు చేరుకుని తుఫాన్ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి సహాయం అందించారు. ఇందులో భాగంగా పేద ప్రజలకు ఆహారాన్ని పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచి, వారి అవసరాలను తెలుసుకుంటూ సహాయక చర్యల్లో భాగస్వాములయ్యారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన పిన్నింటి వెంకట భానోజీ నాయుడు చర్యలపై స్థానికులు అభినందనలు తెలిపారు.

## వెల్దుర్తి పట్టణంలో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు.

**ట్రాఫిక్ సమస్యల వలన కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.**





**వెల్దుర్తి సెప్టెంబరు 24 ( ప్రజా జ్యోతి, రిపోర్టర్ )** వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తిలో పాత బస్టాండ్ నుండి కర్నూల్ రోడ్డు లోని ఈద్గా మసీదు వరకు ట్రాఫిక్ సమస్య లు ఎక్కువయ్యాయి, ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంతో గ్రామాల నుంచి వచ్చే వాహనదారులకు వేరే రహదారి లేక ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ లో 10 నుంచి 20 నిమిషాల దాకా ఉండవలసి వస్తుంది,దీనికి మెయిన్ రోడ్డులో తోపుడు బండ్ల సమస్య ఎక్కువగా ఉంది,దీనికి సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని దుకాణదారులు కోరుకుంటున్నారు,దీని వలన వాహనదారులు చాలా ఇబ్బంది కరంగా మారిందని వాహనదారులు,ప్రజలు వాపోయారు,అధిక ట్రాఫిక్ వలన కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నరు,ఈరహదారి నుండి వచ్చే లారీలను,భారీ వాహనాలను, పగటిపూట కాకుండా రాత్రి వేళల్లో వచ్చేలాగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## కొత్తాళం మండల పరిషత్ కు ప్రత్యేక అధికారి రాజా రఘువీర

**:- గురువారం కొత్తాళం మండలం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజా రఘువీరా**





**కొత్తాళం సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** ఏపీ ప్రభుత్వం మండల పరిషత్ కు ప్రత్యేక అధికారినీ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుత స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీకాలం సెప్టెంబరు 23,24 తేదీలతో ముగిసింది. దీంతో, సెప్టెంబరు 24 నుంచి మండలాలు, సెప్టెంబరు 25 నుంచి జిల్లా పరిషత్‌లు ప్రత్యేక అధికారుల పాలనలోకి వచ్చాయి. కావున మన కొత్తాళం మండలానికి కర్నూలు జిల్లా సివిల్ సప్లై అధికారి రాజా రఘువీరా గురువారం కొత్తాళం మండలం ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. కొత్తాళం ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనకు ప్రత్యేక స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి యోగేశ్వర్ రెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం మెయిన్ రోడ్డుకు రూ.1.50 కోట్ల నిధులు

**ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం**
**--- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా**



**శంఖవరం:అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి న్యూస్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులకు డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డీఎంఎఫ్) నిధుల నుంచి రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులు మంజూరు చేసినందుకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్యప్రభ రాజా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శంఖవరం ప్రధాన రహదారి అభివృద్ధికి రూ. 1.50 కోట్ల నిధులు మంజూరు కావడం స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రహదారి అభివృద్ధి పూర్తయితే ప్రజల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు శంఖవరం ప్రాంతీయ మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు.

## నులిపురుగుల నివారణపై అవగాహన పెంచాలి: ఎమ్మెల్యే కోట్ల



**బేతంచెర్ల: సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నులిపురుగుల నివారణపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన గోడపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న నులిపురుగుల నివారణ మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నులిపురుగుల నివారణ మందులను వైద్యుల సూచనల మేరకు వినియోగించుకోవాలని కోరారు. నులిపురుగుల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే అభినందించారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాగరిక డాక్టర్ తస్లీమా డాక్టర్ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్ ,సీఐ డి.వెంకటేశ్వరరావు ,ఎస్సై రమేష్ బాబు టీడీపీ మండల కన్వీనర్ శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య ,ఉన్నం సూధకర్

## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించాలి




**వెల్దుర్తి సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి రిపోర్టర్ )** ప్రతి అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి అంగన్వాడీలకు వాళ్ల కుటుంబ సభ్యులకు అమలు చేయాలని, పెండింగ్ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని,సెంటర్ల మెర్జ్ చేసిన మినీ సెంటర్ కి వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని,హెల్పర్ల ప్రమోషన్ల కు 5 సంవత్సరాలసీనియారిటీ ని రద్దు చేయాలని ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఐసిడిఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి సూర్య కుమారి మేడం గారికి,సి ఐ టి యు,రాష్ట్ర నాయకత్వం కలిసి రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. ప్రిన్సిపల్ సెక్రెటరీ మేడం గారు వేతనాలు పెంపు, సంక్షేమ పథకాల అమలు విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చినవారు కె.సుబ్బరావమ్మ, జే.లలితమ్మ, కె.ప్రేమ,సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు




**రామాపురం, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని స్థానిక పీఎం ఏపీ మోడల్ స్కూల్ & జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్యామలా దేవి అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కె. తులసి కృష్ణ సమన్వయంతో విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

**మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి**



**గుంతకల్లు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):** వైసిపి పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ ఆకస్మిక మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆయన లేని లోటు పార్టీకి, వ్యక్తిగతంగా నాకు ఎప్పటికీ పూడ్చలేనిది. రాజశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ తీరని శోకాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతు డు ప్రసాదించాలని గుంతకల్లు మాజీ శాసనసభ్యులు మరియు వైసిపి ఇన్చార్జ్ వై. వెంకటరామిరెడ్డి మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

# రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేయాలి.







**వెల్దుర్తి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి. సిపిఐ**

**కర్నూల్ జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించలి**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కిలెనిన్ బాబు డిమాండ్**

**వెల్దుర్తి సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి, రిపోర్టర్ )** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అలాగే వెల్దుర్తి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి కరువు సహాయక చర్యలు చేపట్టాలని రైతులకు రెండు లక్షల దాకా రుణమాఫీ చేయాలని నష్టపరిహారం 50 వేల రూపాయలు చెల్లించాలని పశుగ్రాసం ప్రభుత్వం రైతులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఉపాధి హామీ పథకముల కూలీల రోజువారి కూలీలు 700 రూపాయలు ఇవ్వాలని కోరుతూ వెల్దుర్తి పట్టణంలోని సచివాలయం 1.దగ్గర ధర్నా చేసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు,మండల కార్యదర్శి టి కృష్ణ.మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలని కోరుతూ అలాగే బ్యాంకుల్లో ఉన్న రెండు లక్షల రుణాలను మాఫీ చేయాలని పశువులకు ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబానికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 15 రకాల నిత్యవసర సరుకు ఉచితంగా పంపిణీ చేయాలి జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రజలు వలసలకు వెళ్లకుండా తక్షణమే ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి రోజువారి కూలి 700 రూపాయలు చెల్లించాలి కరువు తీవ్రత దృశ్యాన్ని ఉంచుకొని అన్ని రకాల విద్యార్థులకు ఉచితంగా ఫీజులు చెల్లించాలి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు సిపిఐ సీనియర్ నాయకులు డి రాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు అనీలు ఏఐటియుసి చిన్న ఆటో యూనియన్ నాయకులు మధురాజు బాలరాజు యాదవ్. సిపిఐ ప్రజాసంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పొందూరు మండలంపై తీవ్రస్థాయిలో తుఫాన్ ప్రభావం

- ఉధృతంగా పొంగి పొర్లిన రెల్లిగడ్డ రెండు రోజులుగా ఈదురుగాలులతో ఎడతెరపి లేకుండా కురిసిన వానలు
- ఈదురుగాలులకు నేలకొరిగిన వృక్షాలుపలు ప్రాంతాల్లో వరదనీరు, విద్యుత్ సరఫరా అంతరాయం
- వరద తీవ్రతకు నీటమునిగిన పంటపొలాలు అప్రమత్తమైన పోలీసులు ,అధికారులు
- రెల్లిగడ్డ ప్రవాహంతో సుమారు 80 గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు








**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఆమదాలవలస నియోజకవర్గాన్ని అతలాకుతలం చేసింది. ఇందులో భాగంగా పొందూరు మండలంలో గత రెండు రోజులుగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంట పొలాలు నీటమునిగాయి. పొందూరు , గోరింట , తాడివలస ,బొడ్డేపల్లి సింగూరు పిల్లలవలస తో పాటు పలు గ్రామాల్లో అధికారులు పర్యటించి పరిస్థితులను పర్యవేక్షించారు. పొందూరు మండలంలో బుధవారం రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెల్లిగడ్డ వంతెనపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పోలీసులు పహారా ఏర్పాటు చేసి, వంతెనపై రాకపోకలను నియంత్రించారు.పొందూరు, సంతకవిటి మండలాల్లో సుమారు 80 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**రోడ్లపై కూలిన చెట్లు.. సహాయక చర్యలు అందించి ఎస్.ఐ రాజేష్ :**

రాజాం--చిలకపాలెం--పొందూరు ప్రధాన రహదారిపై పలుచోట్ల చెట్లు కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ రాజేష్ బుధవారం అర్ధరాత్రి నుండి రహదారిపై ఉన్న చెట్లను సిబ్బంది సహాయంతో తొలగించి సహాయక చర్యలు చేపట్టారు.వీటితోపాటు పొందూరు ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో స్కూటీపై చెట్టు కొమ్మలు విరిగిపడటంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది.

**పంట పొలాల్లోకి చేరిన వరదనీరు..**

**లబోదిబోమంటున్న రైతులు :**

భారీ వర్షాల కారణంగా మండలంలో పలు ప్రాంతాల్లో వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. చేతికి వచ్చిన పంట నీట మునగడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనిమెట్ట పంచాయతీ పరిధిలో నాగావళి నది పరివాహక ప్రాంతంలోని కొన్ని ఎకరాల పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. పంట నష్టంపై రైతులు ఆందోళన చెందుతున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు :**

పొందూరు మండలం తానేం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల ఆవరణలోకి డ్రైనేజీ కాలువ లేకపోవడంతో వర్షపు నీరు చేరింది.చిన్నారులకు అందించే పోషకాహారం తడిసి ముద్దయి నీటిపాలైంది. వర్షపు నీటి కారణంగా అంగన్‌వాడీ చిన్నారులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నీటి నిల్వ సమస్యను పరిష్కరించి, విద్యార్థులు, చిన్నారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**వెలుగు సిబ్బందికి తప్పిన ప్రమాదం :**

భారీ వర్షాలు కారణంగా పొందూరు మండల కేంద్రంలో ఉన్న వెలుగు సిబ్బందికి పెను ప్రమాదం తప్పింది.పాత ఆఫీసు భవనం కావడంతో స్లాబ్ పై కప్పు ఊడి పెచ్చులు పెచ్చులుగా కింద పడిపోవడంతో ,సిబ్బంది పరుగులు తీసి ఆరు బయట హఠాత్తుగా వచ్చారు. ఎన్నిసార్లు జిల్లా అధికార యంత్రాంగానికి మొరపెట్టుకున్న స్పందించట్లేదని వెలుగు



సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**అప్రమత్తమైన అధికారులు ,ప్రజలకు జాగ్రత్తల సూచనలు :**

తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో మండల పశువర్ధన శాఖ ఏ.డి ,మండల ప్రత్యేక అధికారి జి రఘునాథ్ ,ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఏ.ఓ శ్రీనివాస రావు,పోలీసులు అధికారులు అప్రమత్తమై పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.వరదనీరు ఉధృతంగా ప్రవహించే రహదారుల పై వంతెనలపై ప్రజలు రాకపోకలు సాగించకుండా జాగ్రత్తలు పాటించేలా చర్యలు చేపట్టి సహాయక చర్యలు అందించారు. వర్షాల నేపథ్యంలో ఎక్కడిక్కడే చెట్లు నెలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.దీంతో మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తన సిబ్బందితో తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టారు.

# దువ్వూరులో ఎర్రచందనం స్మగ్లర్ల పై కాల్పులు

**దువ్వూరు/మైదుకూరు సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** దువ్వూరు లోని జగనన్న కాలనీలో గురువారం తెల్లవారు జామున ఎర్రచందనం స్మగ్లర్ల పై పోలీసులు కాల్పులు జరిపారు.చాపాడు మండలం ఖాదర్ పల్లె కు చెందిన మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్ తో పాటు మిగతా 5 మంది అక్కడ ఉన్నారన్న సమాచారంతో చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి గురువారం తెల్లవారుజామున మూడు గంటలకు దువ్వూరులోని జగనన్న కాలనీ కి చేరుకున్నారు.పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.ఈ క్రమంలో చిన్నయ్య అనే కానిస్టేబుల్ పై స్మగ్లర్లు కత్తితో దాడి చేసారు.ఈ క్రమంలో చాపాడు ఎస్సై ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్ పై రెండు రౌండ్లు కాల్పులు జరిపారు.దీంతో జాకీర్ కాలుకు త్రీవంగా గాయమైంది.జాకీర్ తో పాటు, సుధాకర్ అనే స్మగ్లర్ పోలీసుల కు దొరకగా,మిగతా నలుగురు పారిపోయారు.జాకీర్ ను మొదట మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తర్వాత కడప రిమ్స్ కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం ఈ దాడిలో గాయపడిన కానిస్టేబుల్ చెన్నయ్య మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.సంఘటనా స్థలం నుండి ఒక టెంపో , ఏడు ఎర్రచందనం దుంగలు ఒక కారును స్వాధీనపరచుకొని దువ్వూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. పది రోజుల కిందట కడప జిల్లా పోలీసులు జద్దుర్లలో జాకీర్




ను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించగా అక్కడి నుండి తప్పించుకున్నట్లు సమాచారం.ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్ పై కాల్పులు జరిపిన సమయంలో చాపాడు కు చెందిన కానిస్టేబుల్ చెన్నయ్యకు గాయాలు కావడంతో పరామర్శించడా నికి కడప జిల్లా ఎస్పీ నచికేతన్ మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు.హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ చెన్నయ్య ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ గారితో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దువ్వూరు జగనన్న కాలనీ వద్ద ఒక ఇన్ఫర్మేషన్ మీద వెహికల్ చెకప్ లో ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్ ను పట్టుకునే ప్రయత్నంలో కత్తి తీసుకుని పోలీసులు మీదికి దాడి చేయగా ఆ ప్రయత్నంలో చెన్నయ్య అనే కానిస్టేబుల్ కు గాయాలు కావడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నంలో అతని మీద పోలీసులు



కాల్పులు జరిపారు.జాకీర్ ఎడమ కాలికి బుల్లెట్ తగలడంతో అతనిని కడప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని వద్ద నుండి ఏడు ఎర్రచందనం దొంగ లు రెండు వాహనాలు స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.మైదుకూరు డిఎస్పి మరియు వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## బేతంచెర్ల ప్రత్యేక అధికారిగా బషీర్ ఉన్నిసా బాధ్యతల స్వీకరణ



**బేతంచెర్ల:సెప్టెంబర్24(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా ఎస్. బషీర్ ఉన్నిసా గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.అనంతరం మండల ప్రజా పరిషత్ అధికారి ఫజల్ రహిమాన్, కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రత్యేక అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా వ్యవహారాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ప్రత్యేక అధికారి ఎస్. బషీర్ ఉన్నిసా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన

**ఆర్డీవో, మున్సిపల్ కార్యాలయాల వద్ద నిరసన**

**వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**



**రాయచోటి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం, పరిసర ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదని సీపీఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి నిరంతరంగా సురక్షితమైన తాగునీరు అందించాలని, నీటి సరఫరాలో అంతరాయాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సిపిఐ పట్టణ నాయకులు పి ఆంజనేయులు, కె సురేంద్రతదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.


## ఆలూరులో ఘనంగా మెగా జాబ్ మేళా విజయవంతం శ్రీమతి వైకుంఠం జ్యోతి



**(ప్రజా జ్యోతి) రిపోర్టర్ వీరేష్ చిప్పగిరి మండలంసెప్టెంబర్ 24** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు బీజేఆర్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులు ఆయా కంపెనీల ప్రతినిధుల ఎదుట ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 28 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ విభాగాల్లో 1,455 ఉద్యోగ ఖాళీలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేపట్టాయి. విద్యార్హతలు, నైపుణ్యాలు, అనుభవం తదితర అంశాల ఆధారంగా కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు లభించడంతో పలువురు యువత సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. జాబ్ మేళాకు హాజరైన యువతతో వారు మాట్లాడి ఉద్యోగ అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.నిరుద్యోగ యువతకు ఒకే వేదికపై అనేక కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడంతో జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. భవిష్యత్తులోనూ ఇలాంటి ఉద్యోగ మేళాలను నిర్వహించి స్థానిక యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

## 'స్వచ్ఛత హై సేవ' కార్యక్రమంపై ప్రజలకు అవగాహన

**దువ్వూరు,సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండల కేంద్రంలోని పుల్లయ్య వీధిలో "స్వచ్ఛత హై సేవ" కార్యక్రమంపై ఎంపీడీఓ జవహర్ బాబు గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా చెత్తను విచ్చలవిడిగా పడేయకుండా,తడి,పొడి చెత్త వేరు చేసి హరిత రాయబారులకు ప్రతిరోజు అందించాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రత పాటించడం అందరి బాధ్యత అని, ఆ మేరకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి మరియు హరిత రాయబారులు పాల్గొన్నారు.

# కరువు నుంచి రైతులను ఆదుకోవాలి

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.





**రాయచోటి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** రాష్ట్ర రైతు సంఘం ఆదేశానుసారం అన్నమయ్య జిల్లాలో కరువు విళయతాండవం చేస్తున్న కొన్ని ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగమల్ల రంగారెడ్డి కొంతమంది సహచరులతో కలిసి సందర్శించారు. రంగారెడ్డి బృందంతో తంబళ్లపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ లో డిటి గారికి రైతులు తాము కరువువల్ల పడుతున్న కష్టాలను వివరించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి పంటలకు వేసుకోవడానికి అనుకూలంగా తగిన వర్షాలు కురవకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా టమోటా, కంది, దోస, వేరుశనగ, వరి తదితర పంటలను సాగు చేసిన వారు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుతం వర్షాలులేక పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో అర్థంకాని పరిస్థితి నెలకొందని వాపోయారు. కరువు పరిస్థితులు ఇలాగే కొనసాగితే తాము తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు తీసుకున్న బ్యాంకు రుణాల్లో రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని కోరారు.కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పశువులు, ఆవులు, ఎద్దులు, గొర్రెలు, మేకలకు సరిపడా పశుగ్రాసం ప్రభుత్వం అందించాలని, అవసరమైన దాణాను ఉచితంగా మంజూరు చేయాలని కోరారు.పంటలు నష్టపోయి రైతులు నిరాశకు గురవుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు హరి, వెంకటరమణ, రామప్ప, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డోన్‌లో హోంగార్డులతో అడిషనల్ ఎస్పీ సమావేశం





**డోన్ : సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో హోంగార్డులతో అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోంగార్డులకు సంబంధించిన సమస్యలు, వారి ఆరోగ్య పరిస్థితులు, విధుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన చర్చించారు. ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించడంలో హోంగార్డులు అందించిన సేవలను అభినందించారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన హోంగార్డులకు జిల్లా ఎస్పీ సునీల్ శరన్ కృతజ్ఞతలు తెలిపారని చిన్ని కృష్ణ పేర్కొన్నారు.అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హోంగార్డులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల సమయంలో విధులు నిర్వహిస్తూ నిబంధనలు, పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. హోంగార్డులకు ప్రమాద బీమా సౌకర్యం కింద రూ.2 లక్షల పరిహారం అందించే విధానం రానున్న నెల నుంచి అమల్లోకి వస్తుందని అడిషనల్ ఎస్పీ చిన్ని కృష్ణ తెలిపారు. ప్రమాదవశాత్తు హోంగార్డు మృతి చెందితే వారి కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. హోంగార్డులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

# 629 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ రిహార్సల్స్

**సెప్టెంబర్ 26 ( శనివారం ) న కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో పాసింగ్ పరేడ్.**

**ట్రైనీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,పరేడ్‌ను పరిశీలించినకర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు**

**ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపీఎస్ గారు**









**కర్నూలు సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి, ప్రతినిధి )**కర్నూలు నగరంలోని ఏపీఎస్పీ 2వ బెటాలియన్ పరేడ్ మైదానంలో 2025--26 బ్యాచ్‌కు చెందిన 629 మంది ట్రైనీ కానిస్టేబుళ్ల పాసింగ్ ఔట్ పరేడ్ రిహార్సల్స్ గురువారం జరిగాయి.ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో శిక్షణ పొందిన 430 మంది,కర్నూలు డీటీసీ (డిటిసి)లో శిక్షణ పొందిన 199 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు కలిపి మొత్తం 629 మందికి (శనివారం) సెప్టెంబర్ 26న జరగనున్న ప్రధాన పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొననుండగా, అందుకు సంబంధించిన ముందస్తు పరేడ్ రిహార్సల్స్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు , ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపీఎస్ గారు హాజరై ట్రైనీ పోలీసుల కవాతును పరిశీలించారు.సెప్టెంబర్ 26 న జరగబోయే ప్రధాన పాసింగ్ ఔట్ పరేడ్‌ను సమన్వయంతో విజయవంతం చేయడానికి అధికారులకు, ట్రైనీ పోలీసులకు దిశా నిర్దేశం చేశారు.?శిక్షణ కాలంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లకు కర్నూలు ఎస్పీ, 2 వ బెటాలియన్ కమాండెంట్ అవార్డులు ,ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.?సెప్టెంబర్ 26న జరిగే ప్రధాన వేడుకకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టీజీ భరత్ గారు,కర్నూలు రేంజ్ డీఐజీ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారు,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ఐఏఎస్ గారు ముఖ్య అతిథులుగా ఈ పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమానికి హాజరు కానున్నారు.ట్రైనీలకు శిక్షణ కాలంలో సహకరించి,విశేష సేవలందించిన శిక్షకులకు, పోలీస్ అధికారులకు వారి సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా అడిషనల్ కమాండెంట్ నాగేంద్రరావు,అసిస్టెంట్ కమాండెంట్లు వెంకటరమణ, బాషా, వెంకటశివుడు,డీటీసీ వైస్ ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్,డీఎస్పీలు ఓబులేసు,సుధాకర్ రెడ్డి,సీఐలు విక్రమసింహ, శేషయ్య, తేజామూర్తి, శ్రీధర్, మన్సురుద్దీన్, వెంకటకృష్ణారెడ్డి, లక్ష్మమయ్య, ఆర్ఐలు ఆర్ఎస్ఐలు ,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.రు.

## ఏ ఐ వై ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయండి




**కర్నూలు సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి, ప్రతినిధి )** అక్టోబర్ 3వ తేదీన కర్నూల్ నగరంలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కర్నూలు జిల్లా నిర్మాణ మహాసభను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు,శ్రీనివాసులు పిలుపునిచ్చారు గురువారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు నిర్మాణ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా శ్రీరాములు శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నాయి తప్ప నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు కూటమి ప్రభుత్వం తాను అధికారంలోకి వస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అలా చేయలేని పక్షంలో నెలకు ?3,000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తా ఉన్న ఇచ్చిన మాట నిలబెట్టుకో లేదన్నారు ముఖ్యంగా కర్నూల్ జిల్లాను పారిశ్రామిక హబ్బు చేస్తామని, స్థానిక యువత ఉద్యోగాలు కల్పిస్తామని రైతుల నుండి వేల ఎకరాలు భూములు లాక్కొని యువకులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని వారు మండిపడ్డారు,అదేవిధంగా కర్నూలు జిల్లాలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు తప్ప ఇప్పటివరకు ఆలోచించకపోవడం బాధాకరమన్నారు కూటమి ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురవుతున్న కర్నూలు జిల్లా యువకులకు ఉద్యోగాలు కావాలంటే ఓర్వకల్లు పారిశ్రామిక హబ్ లో స్థానిక యువతకే 70% ఉద్యోగాలు కల్పించే నిజంగా జీవో తీసుకురావాలని హైకోర్టు సాధన కోసం భవిష్యత్ ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి అక్టోబర్ మూడవ తేదీన కర్నూలు జరిగే ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభలు వేదిక కానున్నాయి కావున ఈ మహాసభల్లో అధిక సంఖ్యలో యువతి పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు చంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలంటూ.. నిరసన ర్యాలీ






**దువ్వూరు,సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలం లో విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 9వ రోజుకి చేరుకుంది. ఈ నేపథ్యంలో, దువ్వూరు తహసీల్దార్ ఆఫీస్ వద్ద నిర్వహిస్తున్న విఆర్ఏల నిరసన శిబిరానికి చేరుకున్న తహసీల్దార్ సునీత మరియు తమ సిబ్బంది కలిసి విఆర్ఏ లకు సంఘీభావం తెలిపారు. విఆర్ఏల న్యాయపరమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని వారు ప్రకటించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎస్బిఐ బ్యాంకు వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విఆర్ఎల సంఘం అధ్యక్షులు సంపత్ మాట్లాడుతూ, విఆర్ఎలకు పే స్కేల్ అమలు చేయా లని, నామినీ ప్రాతిపదికన పనిచేస్తున్న వారిని వీఆర్ఎలుగా నియమించా లని, అర్హత కలిగిన వారికి వీఆర్వో, వాచ్ మెన్లు, ఆఫీస్ సబార్డినేట్ తదితర పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన వీఆర్ఎల కుటుంబ స భ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని, ఇతర పెండింగ్ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ కోరారు.

## మంత్రి నారా లోకేశ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఐటీడీపీ నాయకుడు కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి** ఐటీడీపీ నాయకుడు కసినేని మహేంద్ర నాయుడు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ పై నమ్మకంతో అతని దగ్గరకు తీసుకువచ్చిన వినతులను, సమస్యలను మంత్రి లోకేష్ గారికి వివరించారు.సమస్య పరిష్కారం కోసం అనుసరించాల్సిన ప్రణాళికలపై మంత్రి సలహాలు, సూచనలు తీసుకున్నారు.స్థానిక యువతీ, యువకుల ద్వారా వచ్చిన అర్జీలను, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కారం కోసం మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకోవాలని కోరారు.మండల, గ్రామ స్థాయిలో వచ్చిన అర్జీలను స్థానిక అధికారులతో చర్చించి పరిష్కారం చూపని వాటిపై పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అని ఆయన అన్నారు.ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలను గుర్తిస్తూ, తక్షణ నిర్ణయాలు తీసుకునే మంత్రి చొరవ నిజంగా అభినందనీయం. ప్రతి సమస్యను పరిష్కరిస్తామనే నమ్మకాన్ని ఇచ్చిన లోకేష్ అన్నకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని కసినేని పేర్కొన్నారు.

## దౌల్తాపురం రోడ్డుకు మరమ్మతులు ఎప్పుడో?



**చిప్పగిరి సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి న్యూస్)** రిపోర్టర్ వీరేష్ చిప్పగిరి మండలం దౌల్తాపురం నుంచి గుంతకల్ వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల కారణంగా ప్రమాదాల భయం నెలకొంది. రాత్రివేళ ప్రయాణం మరింత ఇబ్బందిగా మారిందని స్థానికులు తెలిపారు. వాహనాలు తరచూ దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## విద్యుత్ ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి



**బాపట్ల సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్ సూచించారు. బాపట్ల మండలం చెరువుపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై తల్లి రమాదేవి, కుమారుడు వెంకటేశ్వర్లు మృతి చెందిన ఘటనపై ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వర్షాలు, గాలులు వీచే సమయంలో ప్రజలు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు, చెట్ల కింద ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ పరికరాలను తడిచేతులతో తాకకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.విద్యుత్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ గ్రామాలు, వార్డుల్లో విద్యుత్ స్తంభాలు, వైర్ల పరిస్థితిని పరిశీలించాలని అన్నారు. గాలులు వీచే సమయంలో సిబ్బందిని క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచి, విద్యుత్ వైర్లు తెగిపడటం, స్తంభాలు దెబ్బతినడం వంటి ఘటనలను వెంటనే గుర్తించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విద్యుత్ పరికరాలు, వైర్లు, స్తంభాల వల్ల సంభవించే ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నం సతీష్ ప్రభాకర్ కోరారు. చెరువుపాలెం గ్రామంలో జరిగిన విషాద ఘటనపై మరోసారి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం.. వైసీపీ శ్రేణులు సమష్టిగా









మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కంబదూరు సెప్టెంబర్:24 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు:** మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో వైసీపీ నాయకుడు రాళ్ల అనంతపురం భీమేష్, అధ్యక్షతన గురువారం ఎంపీటీసీ, జడ్పీటీసీ, కో ఆప్షన్ నెంబర్ ల ఆత్మీయ సన్మాన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి మాజీ ఎంపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ పీడీ తలారి రంగయ్య, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వైసిపి నేత, మదినేని ఉమామహేశ్వర నాయుడు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ, కో ఆప్షన్ నెంబర్, లను శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా అభినందించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పే స్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ములకనూరు తిమ్మ రాయుడు, జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, జిల్లా బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, గుద్దెళ్ళ నాగరాజు, ఫయాజ్, కళ్యాణదుర్గం ఆర్టిఐ కన్వీనర్ కిరణ్, కళ్యాణదుర్గం మైనార్టీ అధ్యక్షుడు



దాదు, టౌన్ కన్వీనర్ వెంకటప్ప, రాయుడు, క్రాంతి, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని మోదీ రాజీనామా చేయాలి

ఎన్నికల సంఘంపై వస్తున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలి
ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల :** దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్న వేళ ఈ పరిస్థితికి బాధ్యత ఎవరిదని ఎంపీ వంశీకృష్ణ ప్రశ్నించారు. ఎన్నికల సంఘం రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర సంస్థగా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, ఎస్ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల అర్హతలకు సంబంధించిన అంశాలపై ఎన్నికల సంఘం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీకి జవాబుదారీనా.. లేక రాజ్యాంగానికి, దేశ ప్రజలకు జవాబుదారీనా అని వంశీకృష్ణ ప్రశ్నించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన.. ఓటర్ల జాబితాలో మార్పులు, పేర్ల తొలగింపు వంటి అంశాలపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కును కాపాడటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడటమేనని ఎంపీ అన్నారు. కోట్లాది మంది ఓటర్లకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం నిలిచేలా ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కోరారు. ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు తలెత్తుతున్నప్పుడు మౌనం సమాధానం కాదని, ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ పై తన బాధ్యతను స్పష్టం చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## నిమజ్జనానికి తరలివెళ్లిన గణనాథులకు జెండా ఊపి స్వాగతం



**మంచిర్యాల :** సీసీసీ నస్పూర్‌లో గురువారం గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులకు హిందూ ఉత్సవ సమితి వేదిక వద్ద నస్పూర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ జెండా ఊపి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి కార్యదర్శి కర్ణకంటి రవీందర్, సతీష్ భవాని (కామాఖ్య దేవాలయం), నస్పూర్ లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ రఘుపతిరావు, రాజలింగం, శ్రీరామోజ్ రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు. గణనాథుల శోభాయాత్ర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఆర్థిక భరోసానివ్వాలి



**సోనాల :** సొనాల మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన జాదవ్ సూసింద్ అనే కౌలురైతు గత కొన్ని రోజుల క్రితం సాగు చేస్తున్నా పంట పొలం లోనే పురు గుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు స్వరా జ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు షారుక్ కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని కలిసి వాస్తవ ఆర్థి క స్థితిగతులపై కుటుంబ సభ్యుల నుండి సమాచారం తీసుకుం టూ, తాను తీసుకున్న కౌలు భూమి 4 ఎకరాల భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నా సందర్భంలో తను సాగుచేస్తున్న పంట భూమిలో పత్తికట్టే తీస్తున్న క్రమంలో పంటలకు అయినా ఖర్చులకి మరియు గత ఏడాదిలో ఆశించినంత పంట దిగుబడి రాక వారి కుటుంబ సభ్యుల ద్వారా సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. వాస్తవంగా గత సంవత్సరం ఆగస్టు 16 నుండి నవంబర్ 04 వరకు కురిసిన అతి భారీ వర్షాలకి పంటాం తాయు ఎదుగకుండా మరొక పక్క ప్రకృతి విపత్తుల ద్వారా పంటలకి అధిక వర్షపాతలు నమోదు కావడంతో తాను సాగుచేసిన పంట భూమిలో ఆశించినంత పంట దిగుబడి రానందున మరియు ఈ ఖరీఫ్‌లో ఆశించినంత పంట ఎదుగుదల లేకపోవడంతో మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జీవో నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారంతో పాటు ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్ర మంలో కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటర్ షారుక్, సునీల్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## కుచులాపూర్‌లో ఘనంగా పోషణ మాసం




**బోథ్ :** బోథ్ మండలంలోని కుచు లాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని గురువారం ఘ నంగా నిర్వహించా రు. దీనిలో భాగంగా వివిధ రకాల ఆకు కూరలు, కూరగాయ లు, పప్పులు, గుడ్లు, పండ్లు పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషకాహారం తీసుకోవడం మూలంగా ఆరోగ్యకరమైన కుటుంబా ల సమాజాన్ని నిర్మించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మైలి నారాయణ, ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ, నరసమ్మ, సూపర్వైజర్ మౌనిక, ఎంపీపీ ఎస్ స్కూల్ చైర్మన్, ప్రమీల, హెచ్ఎం సంధ్యారాణి, రణధీర్, దీపిక, లక్ష్మి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## కాచిగూడ రైల్వేస్టేషన్ కొత్త సొబగులు

**హైదరాబాద్ :** భాగ్యనగర చారిత్రక శోభకు, నిజాం కాలం నాటి నిర్మాణ వైభవానికి ప్రతీకగా నిలిచే కాచిగూడ రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూనే ప్రయాణికులకు ఆధునిక సదుపాయాలు అందించేలా స్టేషన్ పునరాభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే ప్రాథమిక ప్రణాళిక సిద్ధం చేసింది. డ్రాఫ్ట్ కాన్సెప్ట్ ప్లాన్ ప్రకారం సుమారు రూ.474.29 కోట్ల అంచనా వ్యయంతో స్టేషన్‌ను ఆధునికీకరించేందుకు ప్రతిపాదనలు రూపొందించారు. ప్రస్తుతం ఇది కేవలం డ్రాఫ్ట్ ప్లాన్ మాత్రమేనని, తుది ప్రణాళికలో కొన్ని మార్పులు, చేర్పులు ఉండే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు. స్టేషన్ పశ్చిమ వైపున ఉన్న పురాతన హెరిటేజ్ భవనాన్ని యథాతథంగా పరిరక్షించాలని ప్రతిపాదించారు. అదే సమయంలో తూర్పు వైపు, అంబర్‌పేట వైపున ఆధునిక టెర్మినల్ భవనాన్ని నిర్మించేలా డ్రాఫ్ట్ ప్లాన్‌ను రూపొందించారు. దీంతో పాత నిర్మాణానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుతూనే కొత్త అవసరాలకు అనుగుణంగా స్టేషన్‌ను విస్తరించే అవకాశం ఏర్పడుతుంది. ప్లాట్‌ఫాంల పైన 72 మీటర్ల వెడల్పు, 115 మీటర్ల పొడవుతో విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఫుడ్ కోర్టులు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, రిటైల్ అవుట్‌లెట్లు, ప్రదర్శన హాళ్లు, పిల్లల ఆట స్థలాలు వంటి సదుపాయాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. ప్రయాణికులు రైలు కోసం వేచి ఉండే సమయంలో మెరుగైన సౌకర్యాలు పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు. స్టేషన్‌లో రద్దీని తగ్గించి ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడంపై కూడా ప్రణాళికలో దృష్టి పెట్టారు. రైలు ఎక్కే ప్రయాణికులు, రైలు దిగే ప్రయాణికులు ఒకరికి ఒకరు అడ్డంకిగా మారకుండా విడివిడిగా మార్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అవసరమైన చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్‌కు పక్కనే ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్‌తో మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు స్కైవాక్ నిర్మాణాన్ని కూడా ప్రతిపాదించారు. పశ్చిమ, తూర్పు వైపుల వాహనాల పార్కింగ్ కోసం మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రణాళికలో పొందుపరిచారు. రైలు, బస్సు, వ్యక్తిగత వాహనాల రాకపోకలను సమన్వయం చేసేలా మల్టీమోడల్ కనెక్టివిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది

## దసరా నాటికి పదవులు పంపకం

**నల్గొండ :** రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో, అధికార కాంగ్రెస్ పార్టీ అందుకు తగ్గట్టు ప్రణాళికలు రచిస్తోంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు త్వరలోనే పదవుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తోంది. దసరా పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లు, నామినేటెడ్ పదవులను భర్తీ చేయడానికి పార్టీ అధిష్టానం, రాష్ట్ర నాయకత్వం ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. రాబోయే ఎన్నికల వ్యూహంలో భాగంగా ఈ నియామకాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే పావులు కదుపుతోంది. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ సాగుతోంది. ఇందులో భాగంగానే వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సహకార సంఘాలు, ఖంఅూ, మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామక ప్రక్రియను వేగవంతం చేశారుఇటీవల ఢిల్లీ పర్యటనలో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పార్టీ అధిష్టానంతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఈ భేటీలో ఆశావహుల జాబితాను హైకమాండ్‌కు సమర్పించినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నియామకాలపై తుది నిర్ణయం వెలువడనుంది. విజయదశమి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేసి, కార్యకర్తలకు దసరా కానుకగా అందించాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. గత ఎన్నికల నుంచి పార్టీకి అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకులు, గ్రాస్‌రూట్ కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.






# ‘రాకా’.. కోసం 37 మంది.. 92 కెమెరాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘రాకా’. సినిమా ఇంకా ప్రేక్షకుల ముందుకు రాకముందే ఈ మూవీ ప్రపంచ రికార్డు సాధించి వార్తల్లో నిలిచింది. ఏకంగా 37 మంది ఒకేసారి మోషన్ క్యాప్చర్ చేయించుకోవడం ద్వారా ‘రియల్ టైమ్ మోషన్–క్యాప్చర్’(వీశీర్ా‌వశీజూశ్రీవ వీశీఱశీఅ–ఝఱజ్‌బతీవం అఱ =ఝశ్రీ–ఔఱఎవ) విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ రికార్డును అధికారికంగా ధృవీకరించారు. అయితే అసలు ఏంటి ఈ రికార్డ్ అని చాలా మంది సోషల్ మీడియాకు పని చెప్తున్నారు. అదేంటో తెలుసుకుందాం..రండి..!

**ఒకేసారి 37 మంది..**

సాధారణంగా మోషన్ క్యాప్చర్ టెక్నాలజీని ఒకరు లేదా కొంతమంది నటుల యాక్టింగ్‌ను రికార్డు చేసేందుకు ఉపయోగిస్తుంటారు. కానీ ‘రాకా’ కోసం ఏకంగా 37 మంది యాక్టర్స్ యాక్టింగ్‌ని ఒకే సమయంలో క్యాప్చర్ చేశారు. ఇందులో నాలుగేళ్ల చిన్నారి నుంచి 70 ఏళ్ల వ్యక్తి వరకు వివిధ వయసుల వారు కూడా ఉండడం గమనార్హం. అందరి కదలికలను ఒకరికొకరు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా ట్రాక్ చేయడం ఈ ప్రక్రియలో ప్రధాన సవాలుగా నిలిచింది.

**92 కెమెరాలతో భారీ సెటప్**

ఈ రికార్డు కోసం మేకర్స్ ఏకంగా 92 ఆప్టికల్ మోషన్ క్యాప్చర్ కెమెరాలను ఉపయోగించారట. క్యాప్చర్, కాలిబ్రేషన్, నెట్‌వర్కింగ్, సింక్రనైజేషన్‌తో పాటు రియల్ టైమ్ విజువలైజేషన్, ఫేషియల్ క్యాప్చర్ వంటి టెక్నాలజీలను కూడా ఈ సెటప్‌లో భాగం చేశారని తెలిసింది.

**మోషన్ క్యాప్చర్ అంటే?**

నిజ జీవితంలో ఒక నటుడు చేసే యాక్టింగ్‌ని టెక్నాలజీ ద్వారా రికార్డు చేసి, వాటిని డిజిటల్ లేదా జ+× క్యారెక్టర్‌కు అందించడమే మోషన్ క్యాప్చర్. ‘రాకా’లో మాత్రం ఒకరిద్దరి కదలికలు కాకుండా 37 మంది యాక్టింగ్‌ని ఒకేసారి రికార్డు చేశారు. ఈ స్థాయిలో మోషన్ క్యాప్చర్ చేయడానికి ప్రత్యేకమైన పైప్‌లైన్, వర్క్‌ఫ్లోను చిత్రబృందం సిద్ధం చేసింది. ఇందుకోసం అవసరమైన ప్రత్యేక పరికరాలను లాస్ ఏంజెల్స్ నుంచి తీసుకొచ్చి సొంత మోషన్ క్యాప్చర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లు దర్శకుడు అట్లీ వెల్లడించారు.

**బన్నీ, అట్లీ చేతికి గిన్నిస్ సర్టిఫికెట్**

ఈ రికార్డుకు సంబంధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్‌ను అల్లు అర్జున్, అట్లీ అందుకున్నారు. సినిమా విడుదలకు ముందే ఇలాంటి అరుదైన ఘనత సాధించడం ‘రాకా’పై అంచనాలను మరింత పెంచింది. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్‌తో పాటు దీపికా పదుకొణె కీలక పాత్రలో కనిపించనుంది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ స్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో తెరకెక్కుతున్న ఈ సినిమా 2027లో ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్.

# 64 ఏళ్ల వయసులోనూ అదిరిపోయే స్టంట్స్..

## అర్జున్ సర్జా ఫిట్‌నెస్ సీక్రెట్ ఇదేనా?



దక్షిణాది సినీ పరిశ్రమలో ‘యాక్షన్ కింగ్’గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ సర్జా ఇప్పటికీ తన ఫిట్‌నెస్‌తో అభిమానులను ఆశ్చర్యపరుస్తూనే ఉన్నారు. 64 ఏళ్ల వయసులోనూ యువకుడిలా కఠినమైన యాక్షన్ విన్యాసాలు చేయగల ఆయన సామర్థ్యానికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తాజాగా వైరల్ అవుతున్న వీడియోలో అర్జున్ సర్జా ఎంతో సులభంగా గాల్లోకి కాలు ఎత్తి, కరాటే విన్యాసంతో బాటిల్ మూతను ఎగరగొట్టారు. ఈ స్టంట్‌లో ఆయన చూపించిన వేగం, శరీర సౌష్టవం, కాళ్ల ఫ్లెక్సిబిలిటీ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. వయసు 64కు చేరినా ఆయనలోని చురుకుదనం ఏమాత్రం తగ్గలేదంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అర్జున్ సర్జా ఫిట్‌నెస్‌కు ప్రధాన కారణాల్లో మార్షల్ ఆర్ట్స్ సాధన ఒకటిగా చెప్పొచ్చు. చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్‌పై ఆసక్తి పెంచుకున్న ఆయన.. ఇప్పటికీ కరాటే, కిక్ బాక్సింగ్ వంటి శిక్షణను కొనసాగిస్తున్నట్లు గతంలో పలుమార్లు వెల్లడించారు. శరీరాన్ని చురుకుగా ఉంచేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు యోగా, స్ట్రెచింగ్ వంటి సాధనలకు కూడా ప్రాధాన్యత ఇస్తారని సమాచారం. కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, సమతుల్యమైన ఆహారపు అలవాట్లు కూడా తన ఫిట్‌నెస్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాయని అర్జున్ సర్జా గతంలో చెప్పిన సందర్భాలున్నాయి. వయసు పెరిగే కొద్దీ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలంటే నిరంతర సాధన, క్రమశిక్షణ అవసరమనే విషయాన్ని ఆయన జీవనశైలి చూపిస్తోంది. అర్జున్ సర్జా సినీ ప్రస్థానం విషయానికి వస్తే.. తెలుగులో ఆయన నటించిన తొలి చిత్రంగా ‘మా పల్లెలో గోపాలుడు’ (1985) నిలిచింది. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో వరుస అవకాశాలు అందుకుంటూ దక్షిణాదిలో యాక్షన్ హీరోగా తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ‘జెంటిల్‌మెన్’, ‘ఒకే ఒక్కడు’, ‘హనుమాన్ జంక్షన్’, ‘ప్రసాద్’, ‘పుట్టింటికి రా చెల్లి’ వంటి సినిమాలు ఆయనకు తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. తమిళంలో తెరకెక్కిన పలు చిత్రాలు తెలుగులోకి అనువాదం కావడంతో ఆయనకు ఇక్కడ కూడా భారీ అభిమానగణం ఏర్పడింది. ఇప్పటివరకు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో కలిపి 160కి పైగా చిత్రాల్లో నటించిన అర్జున్.. నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ తన ప్రతిభను చాటుకున్నారు. ‘సేవగన్’తో దర్శకుడిగా మారిన ఆయన ఆ తర్వాత ‘జై హింద్’, ‘కర్ణ’, ‘ఎజుమలై’, ‘పరశురామ్’, ‘జై హింద్ 2’ వంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు.



# ‘ఆ రోజు నాకు రెండో జీవితం దక్కింది’.. ఐదేళ్ల క్రితం ప్రమాదాన్ని గుర్తుచేసుకున్న సాయి దుర్గా తేజ్

మెగా హీరో సాయి దుర్గా తేజ్ జీవితంలో 2021 సెప్టెంబర్ నెలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆ నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన.. కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండి చికిత్స తీసుకున్నారు. ప్రమాదం నుంచి క్రమంగా కోలుకుని మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. ఇప్పుడు ఆ ప్రమాదం జరిగి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సాయి దుర్గా తేజ్ చేసిన భావోద్వేగ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితం ఇదే రోజున తనకు జీవితంలో రెండో అవకాశం లభించిందని సాయి దుర్గా తేజ్ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు అందించిన అండ తన కోలుకునే ప్రయాణంలో ఎంతో కీలకంగా నిలిచిందని చెప్పారు. వారి ప్రేమ, ప్రార్థనలు, సందేశాలు తనకు కష్టమైన రోజుల్లో ముందుకు సాగేందుకు బలాన్ని ఇచ్చాయని గుర్తుచేసుకున్నారు. ప్రమాదంలో ఎదురైన గాయాల నుంచి తాను దాదాపు 90 శాతం వరకు కోలుకున్నానని సాయి దుర్గా తేజ్ తెలిపారు. అయితే మాటతీరు సహా కొన్ని విషయాల్లో ఇంకా పూర్తిగా మెరుగుపడేందుకు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రతిరోజూ ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కోలుకుంటున్నానని పేర్కొన్నారు. కష్టమైన ప్రతి రోజు, ఎదురుదెబ్బ తగిలిన ప్రతి సందర్భం, వదిలేయడం సులభంగా అనిపించిన ప్రతి క్షణంలోనూ మీ ప్రేమే నాకు బలాన్ని ఇచ్చింది. ఐదేళ్ల తర్వాత కూడా నేను నిలబడి ఉన్నాను. పోరాడుతున్నాను. జీవిస్తున్నాను అనే భావాన్ని ఆయన తన పోస్ట్‌లో వ్యక్తం చేశారు. తన కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ, పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పినవారికి, ప్రతి సందేశం ద్వారా ప్రేమను పంచుకున్నవారికి సాయి దుర్గా తేజ్ కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి అభిమానుల ప్రేమ కూడా ఒక ముఖ్యమైన కారణమని చెప్పారు. తన ప్రమాదం నుంచి అందరూ ఒక విషయాన్ని నేర్చుకోవాలని సాయి దుర్గా తేజ్ సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం చిన్న నిర్ణయంలా కనిపించినా.. ప్రాణాలను కాపాడటంలో అది ఎంతో కీలకమని తన అనుభవం ద్వారా చెప్పారు. ప్రమాదం తర్వాత సాయి దుర్గా తేజ్ మళ్లీ సినిమాల్లోకి రావడం కూడా అభిమానుల్లో ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగించింది. ఇప్పుడు ఆయన వరుసగా సినిమాలు చేస్తూ తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఇక సాయి దుర్గా తేజ్ నటిస్తున్న తాజా చిత్రం ‘సంబరాల ఏటిగట్టు’. రోహిత్ కేపీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జగపతి బాబు, ఐశ్వర్య లక్ష్మి, శ్రీకాంత్, సాయి కుమార్, అనన్య నాగళ్ల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ నటుడు కూడా ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వెట్రివేల్ పళనిస్వామి ఛాయాగ్రహణం అందిస్తుండగా.. బి. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. భారీ యాక్షన్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# ‘సిగ్మా’ ప్రీ-రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి!




టాలీవుడ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్, గ్లామరస్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై–వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ‘సిగ్మా’ తమిళనాడు సీఎం, నటుడు విజయ్ తనయుడు జేసన్ సంజయ్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయమవుతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కాగా, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ–రిలీజ్ వేడుక రేపు హైదరాబాద్‌లోని ప్రఖ్యాత పార్క్ హయత్ వేదికగా వైభవంగా జరగనుంది. ఈ ఈవెంట్‌కు టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు. స్టార్ డైరెక్టర్‌గా మారుతున్న జేసన్ సంజయ్ మొదటి సినిమా వేడుకకు మెగాస్టార్ గెస్ట్‌గా వస్తుండటంతో ఈ ఈవెంట్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రూ. 500 కోట్ల నేపథ్యంతో సాగే క్రైమ్, గ్యాంబ్లింగ్ మరియు మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ (వీవ్‌ష్ట్రతీఱ =వశ్రీఝంవ) విడుదల చేస్తోంది. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,